# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

ఆదివారం 26, జనవరి 2025 | 16 పేజీలు





16వ పేజీలో...

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

- జిల్లాకేంద్రంలో భారీ ర్యాలీ
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి



# ధ్వంసమా.. ముస్తాబా..!

**సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త**

**రేగళ్లపాడు కల్తీ మొక్కల వ్యవహారం రైతుల్ని కలవరపెడుతుండగా మరో పక్క సమాఖ్య మొక్కలను ప్రూనింగు పేరుతో ధ్వంసం చేస్తుందా ముస్తాబు చేసి వాటిని తిరిగి రైతులకు అంటగట్టాలని చూస్తుందా అని రైతుల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోస్టారిక కంపెనీ నుండి మూడు లక్షలు తంబారకం లక్ష మొక్కలు కల్తీ మొక్కలుగా ఎందుకు పనికిరాకుండా పోయే అని ఓవైపు పత్రికలు ( వార్తతో సహా)కొన్ని రోజుల నుండి కథనాలు ఇస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు గుర్తించినప్పటికీ ఓవైపు సమాఖ్య అవే మొక్కలను ప్రూ నింగ్ చర్యలు చేపడుతుండటంతో రైతులకు మింగుడు పడటం లేదు.**

పామాయిల్ అంట్లు నూటికి నూరు శాతం కల్తీవని గతంలో 80 వేల మొక్కలు కల్లింగ్ చేయడం జరగగా మిగిలిన మొక్కలు కూడా అలాంటివేని అధికారులు ధ్రువీకరించినప్పటికీ సమాఖ్య మాత్రం

- రేగళ్లపాడులో ముమ్మరంగా ప్రూనింగ్
- కల్తీ మొక్కలకు అంట కత్తెర
- వరి కోతలను తలపిస్తున్న సమాఖ్య చేతలు
- ఇదేమిటో తెలియక తలలు పట్టుకుంటున్న రైతులు
- మంత్రి తుమ్మల మాట బేఖాతరు!



2వ పేజీలో...




2వ పేజీలో...

# నేటితో పురపాలక పదవీకాలం ముగింపు

**కొత్తగూడెం, ప్రభాతవార్త**

గ్రామ పంచాయతీల, ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగియగా ఫిబ్రవరి 2 నుంచి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. మండల పరిషత్ అధ్యక్షుల పదవీ కాలము 2024 జులై మూడున, జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవీకాలం జూలై 4న ముగిసింది. ఆ తర్వాత ప్రత్యేక అధికారుల పాలన లోకి మండల పరిషత్తులు, జిల్లా పరిషత్తులు వెళ్లాయి. నేటికీ ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామపంచాయతీలు మండల పరిషత్తులు జిల్లా పరిషత్తులు కొనసాగుతున్నాయి. కుల గణన కారణంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వము జాప్యం చేస్తుంది.

- ప్రత్యేక అధికారుల పాలనలోకి వెళ్ళనున్న మున్సిపాలిటీలు
- ఎన్నికల నిర్వహణలో జాప్యం జరిగే అవకాశం



# భూటకపు ఎన్‌కౌంటర్లను వ్యతిరేకించండి

2వ పేజీలో...

- దామోదర్ చనిపోయాడంటు తప్పుడు లేఖలు విడుదల చేసారు
- అమాయక ఆదివాసీలను హతమర్చారు
- భద్రతా బలగాల దాడులను తిప్పికొట్టిన పిఎల్ జిఏ బలగాలు
- అమరుల త్యాగం వృధా కాదు
- సౌత్ బస్తర్ సబ్ జోనల్ బ్యూరో సమత

**చర్ల : జనవరి25,( ప్రభాతవార్త )**

భూటకపు ఎన్ కౌంటర్లను వ్యతిరేఖించాలని అమాయక అదివాసీలపై బలగాలు చేస్తున్న హింసను ఖండించాలని మావోయిస్టు దక్షణ బస్తర్ సబ్ జోనల్ బ్యూరో సమత పేరిట శనివారం పత్రికలకు లేఖ విడుదల చేసారు. జనవరి 16,17న 8000 మంది పోలీసు బలగాలను సమీకరించి బీజాపూర్ జిల్లాలోని సింగవరం తుండెపల్లి మల్లంపేట పూజారి కంకేర్ తేమల్బట్టి గ్రామాల ప్రజలపై జరిగిన దాడి పిరికిపంద దాడులని ఆ దాడులను మా పిఎల్ జి ఏ బలగాలు తిప్పికొట్టాయని అన్నారు. ఈ పిరికి దాడుల్లో 4 గ్రామాల లో 8 మంది కార్మికులు చనిపోయారని అమరులైన సహచరులందరికీ నివాళులర్పిస్తామన్నారు. తమ నెరవేరని లక్ష్యాలకు గగ్గోలు పెట్టిఖిప్రజలను గందరగోళానికి గురిచేసి నిస్పృహలు సృష్టించేందుకు పోలీసులు 1/2 ఫేక్ స్టేట్‌మెంట్లు ఇచ్చారు. మా సహచరులు దామోదర్ మరియు ఇతర సహచరులు చినిపోయారని ప్రచారం చేసారని విమర్శించారు.

# మణుగూరు ఎల్జీఎస్ కమిటీ సభ్యురాలు మంగ్లీ లొంగుబాటు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో, జనవరి 25, (ప్రభాత వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీకి చెందిన మణుగూరు ఏరియా కమిటీ ఎల్జిఎస్ సభ్యురాలు మడవి మంగ్లీ నవ్య(26) శనివారం ములుగు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ మేరకు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం, ఉసూర్ పిఎస్ పరిధిలోని మల్లంపేట గ్రామానికి మడివి మంగ్లీ తన చిన్నతనంలోనే తండ్రిని




2వ పేజీలో...

# మణుగూరు ఎల్జీఎస్ కమిటీ సభ్యురాలు మంగ్లీ లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి..)

కోల్పోయింది. మల్లంపేట గ్రామం దండకారణ్యంలో ఉండటం వలన కొరుగుట్ట గ్రామానికి చెందిన బోటి అనే మిలిషియా కమాండర్ ప్రోత్సాహంతో ఆమె మిలిషియా సభ్యురాలిగా పార్టీలో చేరి 2018 జనవరి నుండి 2019 జూలై వరకు మిలిషియా సభ్యురాలిగా పనిచేసింది. 2019 సెప్టెంబర్ నెలలో అప్పటి తెలంగాణ రాష్ట్ర కమిటీ సెక్రటరీ అయినటువంటి యాప నారాయణ అలియాస్ హరి భూషణ్, గార్డ్ అయినటువంటి చందు అలియాస్ శీను ప్రోత్సాహంతో ఈమె మణుగూరు ఎల్జీఎస్ లో చేరి కుంజా వీరయ్య (లచ్చన్న) దళంలో పనిచేసింది. పార్టీలో పని చేసే సమయంలో 2023 సంవత్సరంలో ఏరియా రాజేష్ చర్ల దళ కమాండర్ ని పార్టీ అనుమతితో వివాహం చేసుకొన్నది. ఇతను అదే సంవత్సరం మే లో పుట్టపాడు అటవీ ప్రాంతంలో జరిగిన పోలీస్ ఎదురుకాల్పులలో రాజేష్, దేవాళ్ అనే దళ సభ్యులు చనిపోయారు. 2024 సెప్టెంబర్ నెలలో మణుగూరు ఎల్జీఎస్ ఇంచార్జి కుంజా వీరయ్య అలియాస్ లచ్చన్న అతని బృందం కరకగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన పోలీస్ ఎదురు కాల్పులలో చనిపోయారు. ఆ సమయంలో ఆమె ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో ఉందని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. 2018 మార్చి నెలలో పునుగుప్ప గ్రామానికి చెందిన భరత్, చిన్న ఉట్లపల్లికి చెందిన రఘు ఇద్దరినీ పోలీస్ ఇన్ఫార్మర్స్ అని హత్య చేసిన ఘటన, 2021 ఏప్రిల్ నెలలో బీజపూర్ జిల్లా టేకులగూర్య గ్రామం వద్ద మావోయిస్టులు మాటు వేసి పోలీసుల పై దాడి చేసిన ఘటనలో పాల్గొన్నది. ఈ ఘటనలో బీజాపూర్ కి చెందిన డిఆర్జీ సిఆర్పిఎఫ్ 24 మంది పోలీసులు చనిపోయినారు. తరువాత వారి వద్ద ఉన్న ఆయుధాలు అపహరించడం జరిగిందని తెలియజేశారు. ఆమె పార్టీలో పనిచేసినటువంటి సమయంలో పైన పేర్కొన్న ఘటనలలో పాల్గొన్నదని పోలీసులు తెలిపారు. ప్రస్తుత సమాజంలో సిపిఐ (మావోయిస్ట్) పార్టీ సిద్ధాంతాలకు చోటులేదని, అది గమ్యం లేని అర్థరహిత పోరాటంగా భావించి తన కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని భావించి ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవడం జరిగిందని, ఈ సందర్భంగా అజ్ఞాతంలో పనిచేస్తున్న మిగతా మావోయిస్ట్ పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవాలని కోరారు. లొంగిపోయిన వారికి రివార్డ్ తో పాటు, ప్రభుత్వపరంగా పునరావాసం కల్పించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.

# భూటకపు ఎన్ కౌంటర్లను వ్యతిరేకించండి

(మొదటి పేజీ తరువాయి..)

స్వతంత్ర విచారణ జరిపి దోషులను శిక్షించాలి. ఖగార్ఖి పేరుతో గిరిజనులపై సాగుతున్న యుద్ధం. ముఖ్యమంత్రి, విష్ణు దేవ్ సాయి హోంశాఖ మంత్రి విజయ్ వర్మ పోలీసు అధికారులు ఈ పిరికిపంద చర్యను మెచ్చుకోవడం ద్వారా తమ ఫాసిస్టు ముఖాన్ని బయటపెట్టుకున్నారు. ఈ ఘటన జరిగిన సమయంలో వేలాది మంది ప్రజలు ఈ పిరికిపంద చర్యను నిరసిస్తూ పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రజలను అణిచివేసేందుకు ఏకకాలంలో నలుగురు గ్రామస్తులను హత్య చేశారు. దౌర్జన్యాలు, హత్యలు, ప్రజలపై దాడులు, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించారు. ప్రజల గృహోపకరణాలు మరియు ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్ళు, మిల్లులు, కుట్టు మిషన్లు, వడ్లు, బియ్యం మరియు బట్టలు మొదలైనవి ధ్వంసం చేసారని తెలిపారు. మానవహారం పూర్తయిన తర్వాత, మృతదేహాలను తుపాకీతో బలవంతంగా పట్టుకుని బాసగూడకు తరలించారు. గ్రామలకు చెందిన వందలాది మందిని పట్టుకుని తమ వెంట తీసుకెళ్లారు. ఆ వ్యక్తుల ఆచూకీ ఇంకా తెలియరాలేదు. ఇందులో కొంత మంది బలవంతంగా లొంగిపోతారని, రివార్డు నక్సలైట్ పేరుతో కొందరిని చంపే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం పోలీసు అధికారులు అబద్ధాలు చెప్పడం, ప్రచారం చేయడంలో దిట్ట అన్నారు. మా సహచరులు దామోదర్ మరియు ఇతర సహచరులు క్షేమంగా ఉన్నారు. భద్రతా దళాల యొక్క ఈ ప్రధాన ఆపరేషన్‌ను మన శిలిబితి దళాలు ధైర్య ప్రతిఘటనతో విఫలమయ్యాయి. పిఎల్జిఎ జట్టు పోలీసులతో 6 సార్లు ఘర్షణ పడింది. ఈ ఘటనలో 6 మంది పోలీసులు మరణించగా, 8 మంది పోలీసులు గాయపడ్డారు. ఈ పోరాటంలో, మా కామ్రేడ్‌లలో ఒకరు ఉయికే ఆయతు (పీఎం, మోసిగూడ నివాసి) వీరమరణం పొందారు. మరియు ఆ కాల్పుల్లో గాయపడిన కామ్రేడ్ మద్కం లచ్చి (పీఎం, తిమ్మాపూర్ నివాసి) పోలీసులకు చిక్కి చంపబడ్డాడు. పట్టుకుని చంపిన వ్యక్తుల పేర్లు బట్టి (సింగవరం), సోడి భీమా (సింగవరం). సోడి రామ్ (సింగవరం), పొడియం దేవా (సింగవరం), మడకం పట్టుకుని హత్యకు గురైన సహచరుల పేర్లు ఇలా ఉన్నాయి: మద్కం జోగి (ఏసీఎంసౌత్ బస్తర్ డివిజన్ వైద్య బృందం, టోంగ్‌గూడ నివాసి) ప్రజలకు చికిత్స అందించేందుకు తుండెపల్లి గ్రామానికి వెళ్లారు. పోలీసులు వారిని పట్టుకుని, చిత్రహింసలు పెట్టి, గొంతు కోసి చంపారు, తుమ్‌దేపల్లి గ్రామంలో మడావి దేవే (పీపీసీఎం, కుంట ఏరియా నివాసి, కొత్త నేంద్ర), నుప్పో సొమ్మి (పీఎం, పోలెంపల్లి నివాసి), దొడ్డి వాసు (పీఎం, నివాసి). గెల్లూరు), మడకం (శిలీ, పువ్వార్ నివాసి), ముగ్గురు వ్యక్తులు పట్టుకుని చంపబడ్డారు, పూనెం మంగళి (శిలీ, దువల నేంద్ర నివాసి) సింగవరం గ్రామ సమీపంలో హత్య చేసాడు. నీరు, అడవి, భూమి, అస్తిత్వం, గుర్తింపు, హక్కుల కోసం మధ్య భారతంలో జరుగుతున్న ఉద్యమానికి మా పార్టీ నాయకత్వం వహిస్తోంది. బీజేపీ కార్పొరేట్ కంపెనీలకు నంబర్ వన్ సేవకుడిగా మారి సహజ వనరులను, ప్రజా ఆస్తులను ఆ కార్పొరేట్లకు అప్పగించి మన పార్టీని అంతమొందించేందుకు ఖగార్ఖి వార్ ప్లాన్ వేశారు. ఇందులో సామాన్యప్రజానీకం, మా పార్టీ కార్యకర్తలు చనిపోతున్నారు. ప్రతినిత్యం ఆపరేషన్ల పేరుతో సామాన్యుల ప్రాణాలకు తెగించి రివార్డులు ప్రకటిస్తూ కోట్లాది రూపాయలను జేబులో వేసుకుంటున్నారు. బీజేపీ ఒకే పార్టీక ఎన్నికక దేశం (బ్రాహ్మణ హిందూత్వ ఫాసిజం)ఒక భాష (సంస్కృతి) ఒక సంస్కృతి (వర్ణ సంస్కృతి)కామన్ సివిల్ కోడ్‌డెవలప్డ్ ఇండియా (కార్పొరేట్ ఇండియా) వంటి పథకాలను ప్రోత్సహిస్తోంది. రైతులు, కూలీలు, చిరు వ్యాపారులు, విద్యార్థులు, మేధావులు, పాత్రికేయులు, రచయితలు, కళాకారులు, అన్ని రకాల ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు కార్పొరేటీకరణ, సైనికీకరణ వంటి ఉగ్రవాద ప్రణాళికల ద్వారా అందరినీ నిర్మూలించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. అందుకే మావోయిస్టులకే కాదు యావత్ భారతదేశ ప్రజలకు బీజేపీ పెద్ద ముప్పుగా మారింది. కాబట్టి దేశాన్ని, సహజవనరులను, ప్రజా ఆస్తులను, పర్యావరణాన్ని, సంస్కృతిని కాపాడి బీజేపీని నాశనం చేసేందుకు ఐక్యంగా పోరాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఆదివాసీ సంఘాలు, జర్నలిస్టులు, మేధావులు, ప్రతిపక్ష పార్టీలు ఈ మారణకాండపై విచారణ జరిపి నిజానిజాలను దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని, నేరస్థులపై చట్టపరమైన చర్యల కోసం ఉద్యమించాలని కోరుతున్నాం. కార్పొరేటీకరణసైనికీకరణ, ఖగార్ఖి పోరుకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. నయా ఉదారవాద విప్లవం చిరకాలం జీవించండి. భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) చిరకాలం జీవించాలని సౌత్ బస్తర్ సబ్ జోనల్ సమత పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు.

# తెలంగాణలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి

ఖమ్మం, జనవరి 25, ప్రభాతవార్త

తెలంగాణలో మాదిగల జనాభా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం మాదిగ జేఏసీ, ఎస్సీ ఉప కులాల సంఘ నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పిడమర్తి రవి మాట్లాడుతూ... తెలంగాణ మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, జిల్లాల వారిగా వర్గీకరణ జరగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. మహబూబ్ నగర్ లో ఎస్సీలో 90 శాతం మాదిగలు ఉన్నారని, వరంగల్, నల్గొండ, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి లలో 20శాతం, మిగతా జిల్లాల్లో మాలల కంటే మాదిగలు అధికంగా ఉన్నారని అన్నారు. 90శాతం ఉన్న మాదిగలకు 7 శాతం రిజర్వేషన్లు, 10 శాతం ఉన్న మాలలకు



6శాతం. కృష్ణ మాదిగ వర్గీకరణ వల్ల మాలలకు లాభం కలుగుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు మట్టి గురుమూర్తి, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, దక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు, బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు మోటం సైదులు, తెలంగాణ మాదిగ పోరాట సంఘం ఎల్ వెంకటేశ్వర్లు, చర్మకారుల అధ్యక్షులు ఐటికల లత, వడ్డెర సంఘం నాయకులు బత్తుల నగేష్, రాయల రాంబాబు, విజయ్ కుమార్, గద్దల వేణుబాబు, మేకల సత్యనారాయణ, మురళి, కనకపూడి వీరస్వామి, కొండపల్లి మధు, నంద్రు వెంకన్న పాల్గొన్నారు.

# అన్ని అర్హతలు ఉన్నా అన్యాయం చేశారు

ఖమ్మం, జనవరి 25, ప్రభాత వార్త :




ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్టుకు అన్ని అర్హతలు ఉన్నా తనకు అన్యాయం చేశారని ఖమ్మంకు చెందిన రేగళ్ల యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రేగళ్ల యాదగిరి మాట్లాడుతూ... సెప్టెంబర్ 19, 2024లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో డ్రైవర్ పోస్ట్ కు నోటిఫికేషన్ విడుదల చేశారు. డ్రైవర్ పోస్ట్ కు కావలసిన అన్ని అర్హతలు ఉన్న తనను కాకుండా హ్యాండీక్యాప్డ్ తో పెన్షన్ తీసుకుంటూ, తనకంటే పది సంవత్సరాల సీనియారిటీ తక్కువ, అదేవిధంగా తనకంటే తక్కువ వయస్సు గల షేక్ అక్బర్ ను అక్రమ పద్ధతిలో ఎంపిక చేసి తనకు అన్యాయం చేశారని రేగళ్ల యాదగిరి ఆరోపించాడు. ప్రభుత్వం మెడికల్ కళాశాల ఖమ్మం ప్రిన్సిపాల్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. నోటిఫికేషన్ ప్రకారం అన్ని అర్హతలు ఉన్న తనకే డ్రైవర్ ఉద్యోగం వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. జిల్లా అధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

# ధ్వంసమా..... ముస్తాబా...

(మొదటి పేజీ తరువాయి..)

వరి కోతల్ని తలపించే విధంగా కూలీలతో పెట్టి శనివారం ప్రూనింగ్ చర్యలు చేపట్టడంతో వీరి చేష్టలకు రైతులు సైతం తలలు పట్టుకుంటున్నారు.

**మంత్రి తుమ్మల మాట బే ఖా తర్ :**

రేగళ్లపాడు నర్సరీ లో పామాయిల్ కల్తీ మొక్కలు కల్లోలంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు దృష్టికి వెళ్లడంతో మొక్కలు తెచ్చిన కంపెనీ నుండి పైసా తో సహా వసూలు చేయాలని మొక్కలు దిగుమతిలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయిల్ ఫెడ్ ఎండి కి ఆదేశాలు ఇవ్వటం జరిగింది అయినప్పటికీ ఆయిల్ హెడ్ అధికారులు మాత్రం ఏ మొక్కలు అయితే కల్తీ మొక్కలని గుర్తించారో అవే మొక్కలను మంత్రి తుమ్మల ఆదేశాలను బేఖాతరుచేసి తిరిగి ప్రూనింగ్ పేరుతో అంట కత్తిర చేసి మరో మూడు నెలలు పెంచి తిరిగి రైతులకు అంటగట్టాలని చూస్తున్నారని రైతుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రూనింగ్ పేరుతో లక్షల వృధా : నర్సరీలో సహజంగా ఆరోగ్యకరమైన పామాయిల్ మొక్కలు 15 నెలల దాటితే ఇవి ఏడు అడుగులు 8 అడుగులు పై ఎత్తు ఉంటే వీటిని రెండున్నర అడుగులు లేదా మూడు అడుగుల వరకు ప్రూనింగ్ (కటింగ్) చేస్తారు. ఇలా కట్ చేసిన తర్వాత మూడు నెలలు నర్సరీ లో పెంచడంతో మొక్క ఏపుగా ఆరోగ్యంగా కనిపిస్తుంది. కానీ ఇక్కడ ఈ మొక్కలు అసలు పనికిరానివి అని అధికారులు గుర్తించినప్పటికీ తిరిగి ప్రూ నింగుపేరుతో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి తిరిగి రైతుకు అంటగట్టాలని సమ్మాళ్ళ చూస్తుందని రైతుల్లో అనుమానాలు కలుగుతున్నాయి. ఈ ప్రూవినింగ్ పేరుతో ఒక్కో మొక్కకు రెండు రూపాయలు చొప్పున పనికిరాని ఈ రెండు లక్షల మొక్కలకి రూ. 4 లక్షల ఖర్చుపెట్టి ఆలోచన లోసమాఖ్య ఉన్నదని రైతులు ఆరోపిస్తున్నారు. నర్సరీలో నాలుగు లక్షలు అందత్య మొక్కలుగా గుర్తించిన వాటిని అధికారులు రైతులు పత్రికల వారి సమక్షంలో ధ్వంసం చేయాలని, మోసం చేసిన కంపెనీ నుండి డబ్బులు రికవరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆయిల్ ఫెడ్ అశ్వరావుపేట జోన్ ఆయిల్పామ్ గ్రోవర్స్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే పుల్లయ్య ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మొక్కలదిగుమతుల విషయంలో అక్ర మాలకు పాల్పడిన అసలైన పాత్రధారులను గుర్తించి బాధ్యులపై చర్యలు తీసుకో వాలని విధుల నుంచి తొలగించిన అమాయకులైన ఇద్దరు ఔట్సోర్సింగ్ ఉద్యోగు లను తిరిగి నియమించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని పుల్లయ్య కోరుతున్నారు.

# నేటితో పురపాలక పదవీకాలం ముగింపు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రస్తుతము కుల గణన పూర్తయింది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికాగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మునిసిపాలిటీల చైర్ పర్సన్ లు, కౌన్సిలర్స్ పదవీ కాలము నేటితో ముగియనుంది. వారు కూడా ఇక మాజీలు కానున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వము మున్సిపాలిటీలను సైతం ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికల నిర్వహిస్తారా ప్రత్యేక అధికారుల పాలనలో నడిపిస్తారా అనే విషయమై ప్రభుత్వము స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో కౌన్సిలర్ల పదవీకాలం నేడు ముగుస్తుండడంతో మాజీలు కానున్నారు. పదవి కాలము ముగుస్తున్న నేపథ్యంలో చివరి కౌన్సిల్ సమావేశాలు పూర్తి చేశారు. పలుచోట్ల అభివృద్ధిపై కౌన్సిలర్లు ఆందోళనలు చేపట్టిన సంగతి సమస్యలపై అధికారులను నిలదీసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. నేడు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పురపాలక సంఘాల కార్యాలయాల్లో చైర్మన్లు జాతీయ పతాకాలను ఆవిష్కరించనున్నారు. పురపాలక సంఘాల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టారు. పనులకు సంబంధించి బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. పదవి కాలము ముగుస్తుండడంతో చైర్మన్లు, కౌన్సిలర్లు బిల్లులు వస్తాయా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టి బిల్లుల కోసం సర్పంచులు ఎదురుచూస్తున్నారు. అప్పులు తెచ్చి పనులు చేసి బిల్లు రాక చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తున్నారు. బకాయి పడ్డ బిల్లులు చెల్లించాలని సర్పంచులు ఆందోళనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు కూడా చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల బిల్లులు ఎప్పుడు వస్తాయో అనే ఆందోళన చెందుతున్నారు. మున్సిపాలిటీలకు ఎన్నికలు జరిగే లోపే బిల్లులు మంజూరు చేస్తే తమ ఇబ్బందులు తొలగుతాయనిఅంటున్నారు. లేకపోతే ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ శాతం పురపాలక సంఘాల్లో ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# జిల్లా పోలీస్ కమిషనర్ మర్యాదపూర్వక స్వాగతం

క్రైమ్ ఖమ్మం జనవరి 25 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు శనివారం సాయంత్రం ఖమ్మం చేరుకున్నారు జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు జిల్లాకు విచ్చేసిన న్యాయమూర్తులు జస్టిస్ శ్రీమతి శ్రీ సుధా జస్టిస్ శ్రీ భీమపాక నరేష్ జస్టిస్ శ్రీ కాజా శరత్ బృందంలోని వారికి వేర్వేరుగా పోలీస్ కమిషనర్ పూలమొక్కలు అందించారు నగరంలోని నాగార్జునసాగర్ విశ్రాంతి భవనానికి చేరుకున్న న్యాయమూర్తులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నగర అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్పీ రమణమూర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్లు రడం భాను ప్రకాష్ బొమ్మెర బాలకృష్ణ దోమల రమేష్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు ఎం మోహన్ బాబు అర్ఐ కె సాంబశివరావు పోలీస్ సిబ్బంది కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య గుండెపోటుతో మృతి

## - కన్నీటి పర్యంతమైన నాయకులు, కార్యకర్తలు- నిరంతరం పేదల పక్షాన పోరాడిన యోధుడు
## - నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని- నేడు సుజాతనగర్‌లో ఐలయ్య అంత్యక్రియలు

కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త: నిరంతరం ప్రజల కోసం పరితపించే హృదయం అస్తమించింది... నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన నేత అస్తమించారు... తన చివరి శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసమే పోరాడిన మహానాయకుడు. మచ్చలేని మహానేత, తిరుగులేని ఉద్యమకారుడు ఇక లేడు... అని తెలిసిన వెంటనే నిరుపేదలు, స్థానికులు, శ్రేయోభిలాషులు బోరున విలపించారు. కన్నీటి పర్యంతమయ్యారు. ప్రజల తరఫున పోరాడుతున్నటువంటి ప్రజా పోరాట నాయకుడు... ధైర్యంగా మరి తను నమ్మినటువంటి సిద్ధాంతం పట్ల, దీక్ష, పట్టుదలతో నిలబడి రాజకీయాల్లో అనేకమైనటువంటి మార్పులు వచ్చిన ఇబ్బందులు వచ్చిన ఎర్రజెండా పక్కన నిలబడి నేనున్నా అంటూ ధైర్యం ఇచ్చారు... ఇళ్లస్థలాల పోరాటాలు, కార్మిక వర్గం, రైతాంగ పోరాటాలు, అనేక నిర్బంధాలు వచ్చిన నిలబడినటువంటి నాయకుడు కామ్రేడ్ కాసాని ఐలయ్య... ఆయన మరణం సీపీఎం పార్టీకే కాకుండా ఉద్యమానికి ప్రజలకు పని చేస్తున్నటువంటి సంస్థలకు, వ్యక్తులకు, ఈ ప్రాంతానికి నష్టం.. ఏదేమైనా మరింతకాలం మనమధ్య ఉండవలసినటువంటి వ్యక్తి అనారోగ్యంతో కూడా ఆయన ధైర్యంగా ఎదుర్కొన్నాడు. చాలా రోజుల నుంచి అనారోగ్యం ఉన్న వాటన్నిటిని లెక్కచేయకుండా ప్రజా సమస్యలు తుదిశ్వాస వరకు నిన్నటి వరకు కూడా అనారోగ్యంతో కూడా ప్రజల మధ్యనే జీవించినటువంటి వ్యక్తి. ఆయన మరణం పట్ల మరోసారి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కూడా ఈ మరణ వార్త తెలిసిన వెంటనే టెలిఫోన్ ద్వారా వారు తెలుసుకొని సంతాపం ప్రకటించారు. హైదరాబాద్ మీటింగ్‌కి వెళ్తూ కూడా దాన్ని రద్దు చేసుకుని తిరిగి ఐలయ్య భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

### - కాసాని జీవితం లో ముఖ్యమైన కొన్ని విషయాలు...

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం గంగదేవిపల్లి గ్రామంలో 1950 జూలై 8వ తేదీన కాసాని భూమమ్మ మల్లయ్య దంపతులకు జన్మించారు. అనంతరం గంగాదేవి పల్లి, సంఘం గ్రామాల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి కాజీపేటలో పియుసిని మేనమామ ఇంటి వద్ద



నుండి అభ్యసించాడు. అనంతరం 1970 సంవత్సరంలో నాడు వరంగల్ జిల్లాలో ఓంకార్ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాల్లో పాల్గొని సీపీఎం పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. అనంతరం 1971 వ సంవత్సరం తన మేనమామ కూతురు లక్ష్మీతో వివాహం జరిగింది. అనంతరం ప్రజా ఉద్యమాల్లో పాల్గొంటూనే 1974 మార్చి 31వ తేదీన ప్రస్తుత కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం రెడ్డిపాలెం గ్రామానికి బ్రతుకుతెరువు కోసం రావడం జరిగింది. గంగదేవిపల్లిలో అమ్ముకున్న భూమికి ఇక్కడ పదిహేను ఎకరాలు కొనుగోలు చేసి వ్యవసాయం చేసుకున్నారు. ఐలయ్య తండ్రి మల్లయ్య, ఆయన కుటుంబ సభ్యులందరూ ఇక్కడే వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని కొనసాగించుకుంటూ వచ్చారు. ఈ క్రమంలో ఇక్కడ జరుగుతున్న వడ్డీ వసూళ్లు, దోపిడీలు ప్రజల యొక్క ఇబ్బందులు కూలీ ఇవ్వకుండా వెట్టి చాకిరితో ఇబ్బంది పడుతున్న ప్రజల్ని ఆదుకొనటానికి కుటుంబం నుండి బయటకు వచ్చి ఆర్ఎంపీ డాక్టర్‌గా పనిచేస్తూ ప్రజల్ని చైతన్యం చేసే క్రమంలో 1978 దాకా కొనసాగించారు. 1978లో పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా వచ్చి ఒకవైపు తన భార్య లక్ష్మీని, పిల్లల్ని తన సైకిల్‌పై ఎక్కించుకొని ఊరూరు తిరుగుతూ ప్రజల్ని ఐక్యం చేస్తూ, చైతన్యాన్ని నింపుతూ వర్గ పోరాటాలు కొనసాగిస్తూ కూలీ పోరాటాలని పెద్ద ఎత్తున కొనసాగించి విజయం సాధించారు. అనంతరం పంచాయతీ ఎన్నికల్లో1981 లో పోటీ చేసి సర్పంచ్ గా విజయం సాధించారు. అప్పటినుండి 2001 వరకు 20 సంవత్సరాలు పాటు సర్పంచిగా గెలుపొందుతూనే వచ్చారు. ఈ క్రమంలో సీపీఎం పార్టీ నిర్వహించిన కూలిపోరాటాలకు రైతాంగ పోరాటాలకు ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పాల్వంచ నుంచి ఏన్కూర్ వరకు సుమారు 8000 ఇళ్ల స్థలాలు పేదలకు ఇప్పించిన చరిత్ర ఉంది.

అదేవిధంగా తునికాకు కట్ట రేటు కోసం 19 ఆర్గనైజ్ చేస్తూ పెద్ద పోరాటాన్ని కొనసాగించిన చరిత్ర ఉంది. వ్యవసాయ కూలీ పోరాటాల్లో తన భూమిలో వ్యవసాయ కూలీలకు అధిక రేటు ఇచ్చి మిగతా కూలీలకి రేటు పెంచాలని పోరాటాలు కొనసాగించారు. ఈ క్రమంలో 23 సార్లు జైలుకి వెళ్లారు. ఒకవైపు ప్రజా ఉద్యమంలో కొనసాగుతూనే తన కుటుంబాన్ని సైతం ప్రజా ఉద్యమానికి అంకితం ఇచ్చిన మహానేత. కాసాని ఐలయ్యకు భార్య లక్ష్మీ 2017 మే 4 గుండెపోటుతో మరణించారు. వారికి కుమారుడు లెనిన్, కోడలు పావని, కుమార్తె జ్యోతి, అల్లుడు కృష్ణ ఉన్నారు.గత పది సంవత్సరాల నుండి అనారోగ్యానికి గురైనప్పటికీ నేటి వరకు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ అన్ని వర్గాల ప్రజలకు వెన్నుదన్నుగా నిలిచారు.

చివరి వరకు సిపిఎం పార్టీ ఎర్రజెండా విడవకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడిన వ్యక్తి, మహోన్నత నాయకుడు కామ్రేడ్ కాసాని ఐలయ్య (75) కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేస్తున్న సమయంలో హార్ట్ స్ట్రోక్ వచ్చి హఠాత్ మరణానికి గురయ్యారు. మరణ వార్త విన్న వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖ నాయకులు, అన్ని వర్గాల ప్రజలు దిగ్భ్రాంతికి లోనయ్యారు. నేటి కాలంలో మంచి నాయకుడిని కోల్పోయామని భావనతో బరువైన గుండెతో కన్నీటి నివాళులు అర్పిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నుండి కాసాని భౌతికకాయాన్ని తీసుకొచ్చి కొత్తగూడెం సీపీఎం కార్యాలయంలో ఉంచారు. ఆదివారం ఉదయం 10 గంటలకు సుజాతనగర్ మండల కేంద్రంలో సంతాప సభ అనంతరం అంత్యక్రియలు జరుగుతాయని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు తెలిపారు. అంత్యక్రియలు అన్ని వర్గాల ప్రజలు పార్టీ కార్యకర్తలు, నాయకులు, శ్రేయోభిలాషులు ఈ అంత్యక్రియల్లో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# నేరాలు-దారుణాలు

### తల్లి కూతురు అదృశ్యం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

చండ్రుగొండ ప్రభాతవార్త



మండలంలోని తల్లి కూతురు అదృశ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోనికి వచ్చింది వివరాల్లోనికి వెళితే చండ్రుగొండ మండలం మద్దుకూరు గ్రామానికి చెందిన ఏసు మని ని కొత్తగూడెం కు చెందిన శివకు ఇచ్చి వివాహం జరిగింది ఆమెకు ఇద్దరు కూతుర్లు కాగా ఏసు మని భర్త శివ మూడేళ్ల క్రితం మృతి చెందాడు 9 ఏళ్ల పెద్ద కూతుర్ని శివ కుటుంబ సభ్యుల వద్ద ఉంటుంది రెండో కూతురు నీ ఏసుమని వద్దనే ఉంచుకుంటూ అదే గ్రామంలో ఓ ఇంట్లో పని చేస్తూ జీవనం సాగిస్తుంది ఈనెల. మూడో తారీఖున ఏసుమని తన చిన్న కూతురిని తీసుకొని పని కోసమని మణుగూరు వెళ్లి తిరిగి ఇంతవరకు ఇంటికి రాకపోవడంతో యేసుమని తల్లి కాకిరేల మరియమ్మ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై శివరామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

## జిల్లా జడ్జితో కలిసి మొక్క నాటిన విశ్వామిత్ర చౌహాన్



కొత్తగూడెం టౌన్, జనవరి 25 - ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణకై తన వంతు బాధ్యతగా కృషి చేస్తు ప్రతిరోజు మొక్కలు నాటుతున్న చిరంజీవి మూడు విశ్వామిత్ర చౌహాన్ శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్‌తో కలిసి కోర్టు ఆవరణంలో మొక్కలు నాటారు. జడ్జి మాట్లాడుతూ... రోజురోజుకు పెరిగిపోతున్న ఫ్యాక్టరీల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని జీవ వైవిధ్యానికి పర్యావరణమే రక్ష అని అన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ విభాగంలో గణతంత్ర దినోత్సవం రోజు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్న ప్రకృతి ప్రేమికుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి రామారావు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ ఆథారిటీ భానుమతి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారులు పనిచేసే స్థలాలను తనిఖీ చేసిన తర్వాతనే ఉద్యోగులను పంపించాలి

### - పద్మావతి ఖనిని సందర్శించిన జీఎం సేఫ్టీ శ్రీనివాస్



రుద్రంపూర్, జనవరి 25 - ప్రభాతవార్త: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ పద్మావతి ఖని మైన్‌ను జిఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మైన్ లో పనిచేయు ప్రతి ఒక్కరు తప్పక రక్షణ సూత్రాలను పాటిస్తూ పని చేయాలని తెలియజేశారు. అలాగే సూపర్వైజర్లు తమ దగ్గర పని పనిచేసే ఉద్యోగులకు తప్పక ఎస్ఓపి (సేఫ్ ఆపరేట్ ప్రొసీజర్), సిఓపి (కోడ్ ఆఫ్ ప్రాక్టీస్)లను తప్పక పాటించేలా చూడాలని తెలియజేశారు. అధికారులు, సూపర్వైజర్లు మైన్‌లో పని చేసే స్థలాలను తనిఖీ చేసిన తర్వాతనే ఉద్యోగులను పనికి స్థలాలకు పంపించాలని తెలియజేశారు. అలాగే తప్పక రక్షణను పాటించాలని, రక్షణే ప్రధమని తెలియజేశారు.ఎలక్ట్రీషన్, ఫిట్టర్ సూపర్వైజర్లకు షట్ డౌన్ ప్రొసీజర్స్ ఎల్ఓటీఓ (లాక్ అవుట్, ట్యాగ్ అవుట్) తప్పక పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీఎం (సేఫ్టీ)తో పాటు కొత్తగూడెం ఏరియా రక్షణాధికారి ఎం.వెంకటేశ్వర్‌రావు, ఇంచార్జ్ ఏజెంట్ పద్మావతి ఖని ఎం. శ్రీ రమేష్, పద్మావతి ఖని మేనేజర్ శ్యాం ప్రసాద్, గని రక్షణాధికారి వి.వి.ఎస్.కే. కిషోర్ బాబు, అధికారులు సలీం, మచ్చ ప్రదీప్, పి. శ్రీకాంత్ ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# జక్కంపూడి కుటుంబాన్ని పరామర్శించిన మల్లిబాబు యాదవ్

కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, జక్కంపూడి కోటయ్య మాతృమూర్తి శ్యామలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అంతే కాకుండా గత నెలలో వెంకటేశ్వర్లు భార్య చంద్రమ్మ అనారోగ్యంతో మరణించారు. శనివారం జరిగిన శ్యామలమ్మ దశదినకర్మ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ... కేవలం ఒకే ఒక నెలలో ఒక వ్యక్తి తన భార్యను తన తల్లిని కోల్పోవడం ఎంతో బాధాకరమని, ఆ లోటు ఎవరు పూడ్చలేనిదని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఏలాంటి దుర్వ్యసనం లేని మంచి మనిషి జక్కంపూడి అని, అలాంటి వ్యక్తికి ఇలాంటి కష్టం



రావడం బాధకరమని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నర్సింహానాయక్, భూక్యా నాగేంద్రబాబు, ఎస్‌కె రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్, అంబడిపూడి భద్రయ్య, అంబడిపూడి మల్లికార్జున్, చల్ల మల్లయ్య, అంబడిపూడి వెంకటేశ్వర్లు, అంబడిపూడి వెంకటయ్య, జక్కంపూడి నగేష్, జక్కంపూడి ఉపేందర్, పల్లె వెంకటరాములు, బాదావత్ నాగరాజు, నాగండ్ల జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

### గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై బి.సాయికుమార్ కథనం మేరకు డోర్నకల్ మండలం దుబ్బతండాకు చెందిన ఇస్లావత్ భాష, అతని భార్య పిల్లలను మూల పోచారం హాస్టల్‌కు పంపించి తిరిగి మోటార్ సైకిల్ పై ఇంటికి వెలుతుండగా కామేపల్లి మండలం పొన్నెకల్లు బుగ్గవాగు సమీపంలో లారీ ఢీకొంది. దీంతో భార్యాభర్తలు ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ... భాష మృతి చెందాడు. ఈ సంఘటన వివరాలను పేర్కొంటూ మృతుని సోదరుడు అనిల్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు.




# భద్రాద్రిలో ఉట్టిపడిన జాతీయభావం

**-మూడు రంగుల జాతీయ జెండాతో మురిసిన భద్రగిరి**

**-250 మీటర్ల పొడువు గల జాతీయ జెండాతో భారీ ప్రదర్శన**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*




76 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్, శ్రీ నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (కొర్రాజుల గుట్ట) సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ జెండా యొక్క విశిష్టతను, దేశభక్తిని చాటుతూ 250 మీటర్ల పొడవు గల జాతీయ జెండాతో మహనీయుల త్యాగాలను స్మరిస్తూ భారత్ మాతాకీ జై , జై జవాన్ జై కిసాన్, దేశం దేశం వీరుల దేశం భారతదేశం అని నినాదాలు చేస్తూ దేశభక్తిని చాటుతూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ... విద్యార్థులందరూ కూడా ఈ దేశ స్వాతంత్రం కోసం జాతిపిత మహాత్మా గాంధీ, నెహ్రూ, పటేల్, నేతాజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి ఎంతోమంది మహానుభావుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర ఫలాలు అని అన్నారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారందరి స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి , హై స్కూల్ హెచ్ఎం పి.రామకృష్ణ లు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవం గణతంత్ర దినోత్సవం రోజున విద్యార్థులలో ప్రజల్లో మన దేశభక్తిని చాటాలని మహనీయుల త్యాగాన్ని తెలియజేయాలని సంకల్పంతో ప్రతి సంవత్సరం జాతీయ జెండాతో పట్టణంలో ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులందరూ కూడా మహనీయుల ఆదర్శ స్ఫూర్తితో వారి అడుగుజాడల్లో నడుస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులకు ప్రజలకు ప్రతి ఒక్కరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ర్యాలీ కారణంగా వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పట్టణ ట్రాఫిక్ పోలీసులు అడుగడుగునా ఏర్పాట్లు గావించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల హెచ్ఎం పులిపాటి రామకృష్ణ, ఉపాధ్యాయులు ధనకొండ శ్రీనివాసరావు ,పీఈటీ రమణ ట్రస్టు నిర్వాహకులు బాలరాజు, బూరం.నవీన్, బి సాయికుమార్ ,వంశీ , ఎడ్విన్ కిషోర్, ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## ఖైదీలకు న్యాయ అవగాహన సదస్సు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



భద్రాచలం స్పెషల్ సబ్ జైలు నందు శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, సెక్రటరీ భానుమతి న్యాయ అవగాహన సదస్సు స్థానిక జ్యూడిషల్ మేజిస్ట్రేట్ వి.శివనాయక్ ఆధ్వర్యంలో స్పెషల్ సబ్ జైల్‌ను తనిఖీ చేసారు. ముందుగా న్యాయమూర్తులకు ముందుగా ఏఎస్పీ, సీఐల ఆధ్వర్యంలో గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు జైలులోని ఖైదీలకు హక్కులపై గురించి అవగాహన కల్పించారు. క్షణిక ఆవేశం తో ఇక్కట్లు పడొద్దని సూచించారు. అదేవిధంగా జైల్ సూపరింటెండెంట్ ఉపేందర్‌ను న్యాయమూర్తులు జైలు పర్యావరణం పట్ల అభినందనలు తెలిపారు. జ్యూడిషల్ కోర్ట్ నందు వాటర్ సౌకర్యం కక్షిదారులకు కల్పించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ జిల్లా జడ్జి చేతుల మీదుగా ప్రారంభించారు. భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, నాయవాదులు కె. నవీన్,సతీష్,శారద, సంధ్య, వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

## కాసాని ఐలయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

*సారపాక, ప్రభాతవార్త :*



కాసాని ఐలయ్య మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో సారపాకలోని ఆ పార్టీ కార్యాలయంలో కాసాని ఐలయ్య చిత్రపటానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ఐలయ్య ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని, కష్టజీవుల తరుపున నిరంతరం ప్రజల పక్షాన పోరాటం చేసిన పోడు భూములు ఇళ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ రైతుల పట్ల పోరాటం చేసిన గొప్ప నాయకుడు ప్రాణం పోయేం తవరకు నిరంతరం పోరాటాల్లో శ్రమించాడని అన్నారు. నేడు జరిగే అంత్యక్రియల్లో మండలం తరుపున పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన భయ్యా రాము, ఎస్కే అబిదా, పార్టీ సభ్యులు ఎస్.డీ హుస్సేను, కొలూరి నాగమణి, మీనా అన్నపూర్ణ శివ రావులపల్లి వీరయ్య పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు శనివారం ర్యాలీ నిర్వహించారు. దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, సిఐ బీ.అశోక్‌భాబు ఆధ్వర్యంలో లక్ష్మీనగరం గ్రామంలోని ప్రజలు, విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల ప్రతిజ్ఞను చేశారు. భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛయుత, నిష్పక్షపాత ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాషా, లేదా ఎటువంటి ఒత్తిళ్ళకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని, ఇందు మూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నామంటూ ఓటర్ల ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం ఎస్సై గణేష్, పలువురు పోలీసు సిబ్బంది, గిర్దావర్ కల్లూరి వెంకటేశ్వర్లు, నర్సింహారావు, కే.రేగుబల్లి 1 ఆశ్రమ పాఠశాల హెచ్.ఎం సావిత్రి, పలువురు కస్తూరిభా పాఠశాల విద్యార్థులు, వివిధ పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌టియుసి మిత్రపక్షాలకి మాల ఎంప్లాయిస్ యూనియన్ మద్దతు

*సారపాక ,జనవరి 25 ,ప్రభాతవార్త:*



సారపాక ఐటిసి లో ఈనెల 31న జరగనున్న గుర్తింపు సంఘం యూనియన్ ఎన్నికల లో మాల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఎంప్లాయిస్ టిఎన్టియుసి మిత్రపక్షాలకు తమ మద్దతు తెలియజేస్తున్నట్లు శనివారం ప్రకటనలో తెలిపారు. సకాలంలో మంచి వేతన ఒప్పందం చేసి సమర్థవంతంగా పనిచేస్తూ మళ్లీ గెలుపు దిశగా వెళుతున్న టిఎన్టియుసి మిత్రపక్షాలకే రాబోయే వేతన ఒప్పందం చేయగల సత్తా ఉందని విశ్వసిస్తూ తమ పూర్తి మద్దతు టి ఎన్ టి యు సి మిత్రపక్షాలకు ఉంటుందని వారు తెలియజేశారు. రాబోయే గుర్తింపు సంఘ ఎన్నికల్లో టి ఎన్ టి యు సి మిత్రపక్షాల ఘన విజయానికి తమ తోడ్పాటు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి అధ్యక్షులు హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి,మాల మహానాడు గౌరవ అధ్యక్షులు బల్లెం మధు, అధ్యక్షులు తుమ్మల సంగీతరావు , ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసరావు, సామేలు, కట్ట ఆదం, బొప్పన ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో ప్రజల విజ్ఞప్తులపై పొదెం వీరయ్య దృష్టికి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలో గత నాలుగు రోజులుగా జరిగిన గ్రామసభల్లో ప్రజలు ప్రభుత్వానికి ఇచ్చిన విజ్ఞప్తులపై రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, పీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య దృష్టికి దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం తీసుకుని వెళ్ళారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిష్కరించాలని దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం భద్రాచలంలోని పొదెం వీరయ్యను కలిసి ప్రజల విజ్ఞప్తులను ఆయనతో చర్చించారు. అనంతరం పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులతో మాట్లాడుతూ .. నిరుపేదలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ సమన్వయంతో పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూజారి సూర్యచంద్రరావు, సిద్ధి ప్రవీన్, బోడపట్ల శివాజీ, మద్ది కుమారి, వర్సా శివరామకృష్ణ, డింగి సందీప్‌రెడ్డి, వర్సా ప్రసాద్, వాసం రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 4,5,6లలో 23వ అంతర్‌రాష్ట్ర స్థాయి నాటకోత్సవ సంబురాలు

**-సంబురాలకు సంబంధించిన బ్రోచర్‌లను ఆవిష్కరించిన ప్రముఖులు**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఫిబ్రవరి 4,5,6వ తేదీలలో భద్రాద్రి కళాభారతి ఆధ్వర్యంలో తాళ్ళూరి భారతీదేవి మెమోరియల్ 23వ అంతర్‌రాష్ట్ర స్థాయి నాటకోత్సవ సాంస్కృతిక సంబురాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయని కళాభారతి ఫౌండర్ మరియు సెక్రటరి అల్లం నాగేశ్వరరావు అన్నారు. శనివారం పట్టణంలోని జీయర్‌మఠం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఇందుకు సంబంధించిన బ్రోచర్‌లను ఆవిష్కరించారు. 4,5,6వ తేదీలలో జరుగు సాంస్కృతిక కార్యక్రమాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ... ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం మెప్పు కోసం కాదని, మార్పు కోసమని, మంచి రేపటి కోసం, మా ఈ కళాయజ్ఞం చేపడుతున్నామన్నారు. 4వ తేదీన సౌజన్య కళాస్రవంతి ఉత్తరాంధ్ర వారి దేవరాగం నాటిక, 5వ తేదీన విశ్వశాంతి కల్చరల్ అసోసియేసన్ హైద్రాబాద్ వారిచే స్వేచ్ఛ నాటిక నిర్వహించనున్నారు. అదేవిధంగా ప్రముఖ గేయ రచయిత చంద్రబోస్ చొరవతో ఈటీవీ పాడుతా తీయగా జూనియర్స్‌చే సిఈ పాటన సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. 6వ తేదీన అభినయ ఆర్ట్స్ గుంటూరు వారిచే ఇంద్రప్రస్థం నాటికలను నిర్వహించన్నుట్లు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కళాభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో భద్రాచలం ఆర్డీసీ డిపో మేనేజర్ తిరుపతిరావు, తిప్పన సిద్ధులు, వల్లూరి వంశీకృష్ణ, కటుకూరి ప్రభాకర్‌గుప్త, గోళ్ళ భూపతిరావు, దొడ్డిపట్ల కోటేశ్వరరావు, టీ.రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పవర్‌బాయ్స్

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని పవర్ బాయ్స్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ ,సందీప్,శతకీర్తి.సతీష్,సంతోష్ సాయి వర్మ రేవంత్ పాల్గొన్నారు.

# కొత్తగూడెం క్లబ్ అభివృద్ధికి పాటుపడతాను

- తండ్రికి తగ్గ తనయుడిగా పేరుగాంచిన పూర్ణ
- కొత్తగూడెం క్లబ్ నూతన కార్యదర్శిగా కోనేరు పూర్ణచందర్‌రావు



కొత్తగూడెం టౌన్, - (ప్రభాతవార్త): తన తండ్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు నిర్మింపజేసిన కొత్తగూడెం క్లబ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, క్లబ్‌ను మరింత అభివృద్ధి చేస్తానని కొత్తగూడెం క్లబ్ నూతన కార్యదర్శి కోనేరు పూర్ణచందర్‌రావు అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా పేరుగాంచిన పూర్ణచందర్‌రావును నూతన కార్యదర్శిగా నియమించారు. శుక్రవారం క్లబ్ పాలకమండలి నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మాజీ మంత్రి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని వర్గాల ప్రజలకు అప్పుడుగా ఉన్న తనతండ్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు ప్రముఖ పారిశ్రామికవేత్త నవభారత్ యజమాని సహకారంతో కొత్తగూడెం క్లబ్బును నిర్మింపజేయడం జరిగిందని అన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో రాజకీయ పార్టీల సమావేశాలతో పాటు, అన్ని వర్గాల ప్రజలకు వివాహ వేడుకలకు అందుబాటులో ఉండేదని, కొత్తగూడెం క్లబ్ కు తొలుత తన తండ్రి అన్ని తానై నిర్వహించడం జరిగిందని, కాలక్రమీణ ఈ కొత్తగూడెం క్లబ్‌కు అధ్యక్షులుగా కొత్తగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎవరు ఉన్నప్పటికీ సదరు అధికారి అధ్యక్షులుగా కొనసాగుతూ వచ్చారన్నారు. చాలాకాలం ఈ క్లబ్బుకు డాక్టర్ రమేష్ బాబు కార్యదర్శిగా కొనసాగారని, అనివార్య కారణాల కారణంగా డాక్టర్ రమేష్ బాబు క్లబ్ సెక్రటరీ పదవికి రాజీనామా చేయడంతో నూతన సెక్రటరీగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కోనేరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల రాజకీయ వ్యాపార వర్గాలతోపాటు రాజకీయాలకు అతీతంగా ఉన్న ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# భగత్‌సింగ్‌నగర్‌గా నామకరణం

- బోర్డును ఆవిష్కరించిన చైర్పర్సన్ సీతాలక్ష్మి

కొత్తగూడెం టౌన్, - (ప్రభాతవార్త): గృహలక్ష్మీ పథకంలో భాగంగా పాత కొత్తగూడెం డబుల్‌బెడ్‌రూం ప్రాంతంలో 75 గజాల ఇళ్ల ప్రాంగణానికి భగత్‌సింగ్ నగర్‌గా నామకరణ బోర్డును కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్స న్ కాపు సీతాలక్ష్మీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కంచర్ల జమలయ్యతో కలిసి మాట్లాడుతూ... ఈనెల 20వ తారీకు కొత్తగూడెం మున్సిపల్ సాధారణ సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సమక్షంలో 36 మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఈ యొక్క ప్రాంతానికి భగత్‌సింగ్ నగర్‌గా నామకరణం చేయాలని తీర్మానం చేయడం జరిగిందని, గతంలో మాజీ శాసనసభ్యులు టైంలో ఇళ్ల స్థలాల అర్హులను గుర్తించడం జరిగిందని, ఇప్పుడున్న మన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చొరవతో 807 మంది లబ్ధిదారులకు హద్దులు నిర్ణయిస్తూ రాళ్లు పాతి వారికి ఇళ్ల స్థలాలను అందించడం జరిగిందని అన్నారు. ఈ పేరు నామకరణం చేయడం పట్ల 36 వార్డుల నుండి వచ్చినటువంటి లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. భగత్ సింగ్ నగర్ పేరు పెట్టడం ఈ ప్రాంతానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుందని వారు కొనియాడారు.



ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కేశం శెట్టి సుజాత ,కౌన్సిలర్లు బాలిశెట్టి సత్యభామ, కోలాపూర్ ధర్మరాజు, బండి నరసింహా, మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, బోయిన విజయ్, అంబుల వేణు ,తంగెళ్ల లక్ష్మణ్, మోరే రూప, వణిచర్ల విమల, తలుగు అనిల్, మాజీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, మోరే రమేష్, కేశం శెట్టి విజయ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాసాని అంతిమయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కొత్తగూడెం టౌన్, జనవరి 25 - (ప్రభాతవార్త): సీపీఎం పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు కామ్రేడ్ కాసాని ఐలయ్య గుండెపోటుతో శనివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ ప్రముఖులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. కొత్తగూడెంలో నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొని తమ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కోనేరు సత్యనారాయణ (చిన్ని), కంచర్ల చంద్రశేఖర్, కోనేరు పూర్ణచందర్‌రావు, ఆళ్ల మురళి, జేవీఎస్ చౌదరి, మండె వీరహన్మంతరావులు పాల్గొని సంతాపం తెలిపారు.

# ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



కొత్తగూడెం టౌన్, జనవరి 25 - (ప్రభాతవార్త): ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను, డైరీని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తెల్లం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెండెకట్ల. కృష్ణయ్య, ఆర్గనైజింగ్, సెక్రటరీ, బుగ్గ. రామనాథం, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా అధ్యక్షులు, పొలెబోయిన.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి, ఈసాల. కృష్ణయ్య,ఆదివాసీ అడ్వొకేట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, అరేం. పాపారావు ఏఈడబ్ల్యూసీపీ, సీనియర్ నాయకులు బెండబోయిన. తాతారావు, పోలెబోయిన. రామయ్య, పెండెకట్ల. ప్రకాష్, కుంజా. సందీప్,జవ్వాజి. ప్రణయ్ కుమార్,బొల్లిపల్లి. నరేష్, సర్పపాక. కృష్ణయ్య, నారం. కావ్య,పూనెం. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

కొత్తగూడెం, జనవరి 25 - (ప్రభాతవార్త): సింగరేణి హెడ్డాఫీస్‌లో సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ముఖ్య అతిథులుగా డైరెక్టర్ (పా) జీవీ రెడ్డి, ఈఅండ్ఎం సత్యనారాయణ, జీఎం పర్సనల్ కవిత నాయుడు, జి ఎం సి పి పి మనోహర్, చీఫ్ లైసెన్ ఆఫీసర్ మణుగూరు దుర్గం రాంచందర్, జీఎం కొత్తగూడెం శాలెంరాజు, జి ఎం సేఫ్టీ కార్పొరేట్ సిహెచ్ శ్రీనివాస్, జీఎం సేఫ్టీ కార్పొరేట్ శ్రీనివాస్, బి నికోలస్, కే శ్రీనివాసరావు వెల్ఫేర్ అండ్ ఆర్ సి , జీఎం సుబ్బారావు ఫైనాన్స్ కార్పొరేట్, వి.వి ఎన్ రాజుగారు ,బొజ్జ రవి ఐ ఈ డి ఏజీఎం, ఏబిటియూసీ నాయకులు ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య, వంగ వెంకట్, రమణమూర్తి ఐ ఎన్ టి యు సి నాయకులు రాజా, బందెల విజేందర్, సూరజ్, బాలరాజు, శ్రీను, అనుదీప్, అమరేందర్, రాజు రాజేష్ సుమన్ అజయ్ వినోద్ భీమ్ బాబు తదితరులు పాల్గొన్నారు

# పోరు బిడ్డ కాసానికి ఘన నివాళి



కొత్తగూడెం టౌన్, జనవరి 25 - (ప్రభాతవార్త): ఎర్రజెండా పోరాట యోధుడు సుదీర్ఘకాలం పేదల పక్షాన పోరాటం చేసిన కాసాని అయిలయ్య అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో కాసాని అయిలయ్య మృతదేహానికి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాసాని మృతి పేద,పీడిత,కార్మిక,కర్షక ప్రజలకు తీవ్ర నష్టమని అన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాసాని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలిపారు. ఆయన లాంటి నిజాయితీ గల నాయకులు అరుదుగా ఉంటారని,చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేసిన పోరాట యోధుడని పేర్కొన్నారు.పార్టీ శ్రేణులు,ప్రజాస్వామ్యవాదులు ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేయాలని కోరారు. అదేవిధంగా సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ కూడా అయిలయ్య మృతి కి నివాళులర్పించారు.

# ఐలయ్య మృతికి ఎమ్మెల్యే కూనంనేని సంతాపం



కొత్తగూడెం టౌన్, జనవరి 25 - (ప్రభాతవార్త): సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ రాష్ట్ర నాయకులు, సుజాతనగర్ మండలానికి చెందిన కాసాని ఐలయ్య మృతిపట్ల సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపాన్ని ప్రకటించారు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యకర్తల సందర్శనార్థం సిపిఎం జిల్లా కార్యాలయంలో ఉంచిన ఐలయ్య మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాసాని ఐలయ్య నిబద్ధతగల కమ్యూనిస్టు నేత అని, కొత్తగూడెం ప్రాంతంలో అనేక ప్రజా ఉద్యమాలు నిర్మించారని, ప్రజలను పోరాటాలవైపు నడిపించారన్నారు. ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, అయన ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టులు కృషి చేయాలన్నారు.

# జాతీయ ఓటర్ దినోత్సవ ర్యాలీ

జూలూరుపాడు, జనవరి 25 - (ప్రభాతవార్త):



జాతీయ ఓటర్ దినోత్సవాన్ని శనివారం మండలంలో ఘనంగా జరుపు కున్నారు సాధన కళాశాల నుండి గుండె పూడి క్రాస్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు టోపీలు ధరించి పాల్గొన్నారు. ర్యాలీలో తాసిల్దార్ స్వాతి బిందు, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎస్సై బాదావత్ రవి, ఎంపీ ఓ తులసీరామ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఐలయ్య మృతి ఉద్యమాలకు తీరని లోటు

జూలూరుపాడు, జనవరి 25 - (ప్రభాతవార్త): సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య శనివారం గుండెపోటుతో మృతి చెందారు. మండలానికి చెందిన సహకార సంఘం చైర్మన్ చీమలపాటి భిక్షం, సిపిఎం నాయకులు బానోతు మధు, పల్లమల చంద్రరావు, మాలోత్ రాములు, గోవిందు, కడియాల సత్యనారాయణ, సీతారాములు మోలాలి దానయ్య తదితరులు కాసాని భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఐలయ్య మృతి పట్ల అల్లాడి నరసింహారావు ,చంద్ర నరేంద్ర కుమార్ , గుండె పిన్ని వెంకటేశ్వర్లు ,బానోత్ ధర్మ, సిద్దు నరసింహారావు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన మృతి ఉద్యమాలకు తీరనిలోటు అన్నారు.

## మంగళ బోడులో ప్రత్యేక వైద్య శిబిరం





చంద్రుగొండ ప్రభాతవార్త

శనివారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రియాంక గారి ఆధ్వర్యంలో వైద్య బృందం చంద్రుగొండ మండలం మద్దుకూరు శివారు మంగళ బోడు గుత్తి కోయల గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం మరియు గర్భిణీలకు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం జరిగినది. ముందుగా గ్రామంలో అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి జ్వర పీడితులకు రక్తనామోనాలు సేకరించడం జరిగినది. అనంతరం గ్రామములో ఉన్న గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు అందించడం జరిగినది. ఈ సందర్భంగా వైద్యురాలు డాక్టర్ ప్రియాంక గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చలి తీవ్రత ఎక్కువగా ఉన్నది కనుక చిన్న పిల్లలను వృద్ధులను సరైన జాగ్రత్తలు పాటించాలని, యుక్త వయసు బాలికలకు మంచి పోషకాహారం అందించడం వల్ల వయసుకు తగ్గ ఎత్తు బరువు ఉంటారని తెలియజేసినారు. ఏదైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రానికి వచ్చి చికిత్సలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ ప్రియాంక హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు లీలిబీళి హరిక , హెల్త్ అసిస్టెంట్ రాందాసు ఆరోగ్య కార్యకర్త భవాని ఆశా కార్యకర్త లు పాల్గొన్నారు

## ఫారెస్ట్ సిబ్బందికి అడవులపై అవగాహన

ఆళ్లపల్లి జనవరి 25 ప్రభాతవార్త



కిన్నెరసాని వైల్డ్ లైఫ్ డివిజన్ పరిధిలో గురువారం నాలుగు రేంజ్ లు కలిసి రేగళ్ల రేంజ్ పరిధి నుండి డిఎఫ్ఓ క్రిష్ణగౌడ్ రేంజర్ జెశ్వంత్ ఫారెస్ట్ సిబ్బంది ఆధ్వర్యంలోను చాతకొండ రేంజ్ ఎఫ్ డి ఓ బి బాబురావు ఫారెస్ట్ సిబ్బంది ఆధ్వర్యంలోను ఆళ్లపల్లి రేంజ్ రేంజర్ కిరణ్ కుమార్ ఫారెస్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో రేంజ్ రేంజర్ కవిత మాధురి ఆధ్వర్యంలోనూ ఈ నాలుగు రేంజ్ ల ఫారెస్ట్ సిబ్బంది ఆధ్వర్యంలో తమ తమ రేంజ్ ల ఆధ్వర్యంలో అడవి మార్గంలో కాలినడకతో అడవులను పరిశీలించుకుంటూ అడవిలో ఉన్న వన్యప్రాణు లో నీటి గుంటలు అడవిలో కట్టిన చెక్ డ్యాములను చెరువుకుంటలను పరిశీలించుకుంటూ రంగాపురం బేస్ క్యాంప్ చేరుకొన్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎఫ్ఓ క్రిష్ణగౌడ్ ఎఫ్ డిఓ బాబు మాట్లాడుతూ నాలుగు రేంజ్ పరిధిలో ఉన్న ఫారెస్ట్ సిబ్బందికి వైల్డ్ లైఫ్ అడవిలో ఉన్నటువంటి వన్యప్రాణులు వేటాడటం కొత్తగా మళ్లీ పోడు భూములు నరకడం అడివిలో ఉన్న వృక్షాలను నరకకుండా చూడాలని ముఖ్యంగా ఎండాకాలం వస్తున్న తరుణంలో అడవిలో నిప్పులు అంటించడం పై అవగాహన కల్పించారు. ఫారెస్ట్ సిబ్బంది కూడా ప్రజలలో అవగాహన కల్పించాలని అడివిలో వన్యప్రాణులను వేటాడటం కానీ ఉచ్చులు వేయడం కానీ కొత్త పోడు భూములను నరకడం కానీ నిప్పులు అంటించడం కానీ చేస్తే చట్టా రిత్యా చర్యలు ఉంటాయని తెలియజేయాలని వారు అన్నారు ఇదే కాకుండా ప్రజలు అడవిలో వృక్షాలు నరికితే రేపటి తరుణం లో మానవ జీవితానికి గాలి పీల్చడానికి కూడా వృక్షాలు ఉండవని మన అడవిని మనమే కాపాడుకోవాలని అడవిని రక్షించుకోవాలని వారు అన్నారు. ఇది ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు

## జిల్లా ఎస్పీని కలిసిన 'కోనేరు'

కొత్తగూడెం టౌన్, జనవరి 25 - ప్రభాతవార్త:



ఎస్పీ రోహిత్ రాజ్‌ను కొత్తగూడెం క్లబ్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన కోనేరు పూర్ణ చందర్ రావుమర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగూడెం క్లబ్ కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన సందర్భంగా ఆ యన జిల్లా ఎస్పీని తన కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ వైద్యులు, కొత్తగూడెం క్లబ్ మాజీ కార్యదర్శి వాసిరెడ్డి రమేష్ బాబు పాల్గొన్నారు

## రక్తదానం ప్రాణదానం తో సమానం



పాల్వంచ టౌన్, జనవరి 25 - ప్రభాతవార్త:

రక్తదానం ప్రాణ దానంతో సమానం అని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పాల్వంచ పట్టణం అంబేద్కర్ సెంటర్లో ప్రముఖ వ్యాపార సంస్థ రిలయన్స్ స్మార్ట్ సహకారంతో మేనేజర్ పెద్దపల్లి మహేష్, ఉలవపూడి వెంకట గౌతమ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు అభినందనలు తెలిపారు. శిబిరాన్ని ఏర్పాటు చేసిన రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... అత్యవసర సమయాల్లో రక్తం అందక ఎంతోమంది మృతి చెందుతున్నారని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలన్నారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరూ మరో పది మందికి రక్తదానం ఆవశ్యకతను తెలియజేయాలని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన కొత్వాలను కాంగ్రెస్ నాయకులు రిలయన్స్ స్మార్ట్ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పెద్దమ్మ తల్లి దేవాలయం మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, కాల్వ దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఉలవపూడి రాము, ఉలవపూడి నవీన్, కందుకూరు రాము, పులి సత్యనారాయణ, గంధం నరసింహారావు, అజ్మీర రమేష్, వై మహేష్, గంధం సతీష్, కాసిం, బాలు, రిలయన్స్ స్మార్ట్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



చంద్రుగొండ ప్రభాతవార్త

జాతీయ ఓటర్ల దినోత్సవం 2025 ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాల్లో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రెవిన్యూ కార్యాలయం ఆవరణలో తహశీల్దార్ బి సంధ్యారాణి, ఆధ్వర్యంలో నూతన ఓటర్లను ఆకర్షించే విధంగా ముగ్గులు వేసారు. అనంతరం గ్రామస్తులు, కార్యాలయం సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ.... 1950 లో భారత ఎన్నికల సంఘం స్థాపన దినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువ పై యువతకు అవగాహన పెంచడం, 18 సంవత్సరాల నిండిన వారందరికీ ఓటర్ జాబితాలో పేరు నమోదు చేసి ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, గానుగుపాడు సహకార సంఘం సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, గుంపెన సొసైటీ మాజీ చైర్మన్ మేడా మోహన్ రావు, ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడు గాదె లింగయ్య, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ బిఎల్వో అవార్డుకు కృష్ణవేణి ఎంపిక

కొత్తగూడెం టౌన్, జనవరి 25 - ప్రభాతవార్త:

రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బూత్‌లెవల్ ఆఫీసర్‌గా పట్టణానికి చెందిన సామల కృష్ణవేణి ఎంపికయ్యారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో శనివారం గవర్నర్ జిష్ను దేవ వర్మ తరుపున రాష్ట్ర ఎన్నికల సిఈవో సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ బిఎల్వో అవార్డు ఆమె అందుకున్నారు. రాష్ట్ర ఎన్నికల కార్యదర్శి రాణి కుముదిని, జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి సమక్షంలో అవార్డును బహుకరించారు. ఈ సందర్భంగా బిఎల్వో కృష్ణవేణి మాట్లాడుతూ... ఈ అవార్డును అందుకోడానికి సహాయ, సహకారాలు అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, తహశీల్దార్ పుల్లయ్య, సిడిపివో విజయకుమారికి కృతజ్ఞతలు తెలిపారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## ప్రతీ ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్సు, వాహనాల బీమా కలిగి ఉండాలి



పాల్వంచ క్రైం, జనవరి 25 - ప్రభాతవార్త:

జాతీయ రహదారి భద్రత మాసోత్సవం దృష్ట్యా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్‌డీపీవో పాల్వంచ, సీఐ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వాహన డ్రైవర్లు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సుతో పాటు బీమా సౌకర్యం కలిగి ఉండాలని అన్నారు., పీఎంఎస్‌బీవై, పీఎంజెఏజేబీవై బీమాయోజన బీమా పాలసీ గురించి వివరించారు. ఆటో డ్రైవర్లు, ట్యాక్సీలు, టాటా మ్యాజిక్ డ్రైవర్లు, యజమానులకు వివరించారు. మొత్తం 200 మంది సభ్యులు పాల్గొన్నారు.

## శివాలయం విగ్రహ ప్రతిష్టకు ప్రత్యేక ఆహ్వానం



పాల్వంచ టౌన్, జనవరి 25 - ప్రభాతవార్త:

పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాథపురంలో ప్రసిద్ధి చెందిన కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మగుడి ఆధ్వర్యంలో నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్ట, కనకదుర్గ అమ్మవారి పంచమ పుష్కర కుంబాభిషేకం, కల్యాణ మంటపం, అన్నదాన సత్రం ప్రారంభోత్సవ కార్యక్రమ పూజలు ఫిబ్రవరి 6 తేదీ నుంచి 10వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా దేవస్థానం ద్వారా పాల్వంచలోని 60 దేవాలయాలకు ఆహ్వాన పత్రికలతో పాటు అమ్మవార్లకు చీర, సారె, పసుపు, కుంకుమ, జాకెట్, కందువాలు, ప్రసాదాలను ఆహ్వానాలు పంపారు. ఇందులో భాగంగా పెద్దమ్మతల్లి దేవస్థానం నిర్వాహకులకు పాత పాల్వంచలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజారి సింహాద్రి ఆనందకుమారాచార్యులు, నిర్వాహకులు స్వాగతం పలికారు. మైసమ్మ తల్లి దేవాలయంలో పూజారి పురాణం సుమన్ శాస్త్రీ, కమిటీ సభ్యులు పెద్దమ్మతల్లి దేవస్థానం నిర్వాహకులకు స్వాగతం పలికారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజారి గోవర్ధన్ రంగాచార్యులు ఆధ్వర్యంలో స్వాగతంపలికారు. ఈ పూజలు, స్వాగత కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దమ్మ తల్లి దేవాలయం ప్రధాన పూజారి రమేష్, మాజీ డైరెక్టర్ శీలశిరీ ఆచార్యులు, బ్రాహ్మణ సమాజం ముక్తేవి ప్రసాద్, మృత్యుంజయ శర్మ, కొండపల్లి కృష్ణార్జున రావు, రమాదేవి, రంగమ్మ, కిలారి సుజాత, సీతక్క, రాఘవమ్మ, కృష్ణవేణి, సోములపల్లి శ్రీదేవి, వంగా రమేష్, మనసం శరత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు

జూలూరుపాడు, జనవరి 25 - ప్రభాతవార్త:

జాతీయ ఓటర్ల దినోత్స వాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థిని లకు ముగ్గులు పోటీలు నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు సురవనేని శాంతకుమారి రామనాథం జి వెంకటేశ్వరరావు ఉమామహేశ్వరి కృష్ణ రమేష్ పటేల్ జీవిఆర్ ప్రసాద్ జి.వి.ఆర్ మ్యాథ్స్ లలిత పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**బోనకల. ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కస్తూర్బా గాంధీ పాఠశాల, బీసీ సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి ఖమ్మం బస్టాండ్ సెంటర్ నందు మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ, మండల పరిషత్, పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి ఏటా జనవరి 25న భారతదేశం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటుందని అన్నారు. 1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తుందన్నారు. ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు ఈ ఓటర్ల దినోత్సవం



జరుపుకుంటున్నామని, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు ప్రోత్సహించేలా నేడు ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశంలో యువతి యువకులు ఓటర్లుగా నమోదు చేసుకునేలా జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రవేశపెట్టారని అన్నారు. అర్హత గల యువతీ, యువకులు చాలామంది ఓటర్లు నమోదు చేసుకోవడం లేదని, ఈ సమస్యను అధిగమించేందుకు చొరవ చూపాలని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశం అన్నారు. ఓటు హక్కు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అధికారులు ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేలా శుక్రవారం విద్యార్థులచే ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా అక్షరాస్యతను ప్రోత్సహించడంలోనూ జాతీయ ఓటర్ల దినోత్సవం కీలక పాత్ర పోషిస్తోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రురావత్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు, గిర్దావర్ 1 గుగులోతు లక్ష్మణ్, కస్తూర్బా పాఠశాల , బీసీ వెల్ఫేర్ పాఠశాల , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ పాలకవర్గం పనితీరు బేష్

## ప్రజలకు సేవ చేస్తే వచ్చే గుర్తింపు అనన్యం.. మున్సిపల్ పాలకవర్గ వీడ్కోలు కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యేలు స్వామి దాసు జగన్మోహన్రావు కొండబాల

**మధిర జనవరి 25 ప్రభాతవార్త**

ఐదేళ్లుగా మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కృషిచేసి ప్రజల మన్ననలతో ఆత్మీయ వీడ్కోలు పొందడం మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్ల పాలనా తీరుకు నిదర్శనమని, మాజీ



ఎంపీ నామా నాగేశ్వరరావు ఎమ్మెల్సీ తాత మధు అన్నారు. శనివారం పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో కమిషనర్ ఏ సంపత్ కుమార్ అధ్యక్షతన పాలకవర్గ వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం అనేవి నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వాలు మారిన ఈ కార్యక్రమం కొనసాగుతూ ఉంటుందని అన్నారు. ఐదేళ్ల కాలంలో మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులను మంజూరు చేయడంలో తమ వంతు పాత్ర నిర్వహించామన్నారు. ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో పాలన దక్షతతో రాజకీయ పార్టీల కౌన్సిలర్ల సమన్వయంతో అభివృద్ధి కోసం



చైర్పర్సన్ నిర్వహించిన పాత్ర అభినందనీయం అన్నారు. నాలుగేళ్ల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం లో అభివృద్ధికి బాటలు వేయడం జరిగిందని. ఇదే క్రమంలో ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ.100 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజలు చేయడం జరిగిందని ఇది అభినందనీయమని అన్నారు. మధిర అంటేనే ఒక ప్రత్యేకత అని, ఎంతోమంది రాజకీయ మేధావులను ప్రజాప్రతినిధులను అందించిన పోరాటాల గడ్డ అని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవడానికి రాజకీయాల కతీతంగా ప్రజాస్వామ్య యుతమైన బాధ్యతలను పంచుకోవడంలో మధిర ప్రాంతం సాటి రాదని అన్నారు రానున్న కాలంలో మధిర అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఉంటాయని ఆ తర్వాత ప్రతి ఒక్కరూ ప్రజల సంక్షేమం ఆ ప్రాంత అభివృద్ధి కోసం సమన్వయంతో పని చేయాల్సిన బాధ్యత ఉన్నదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన గ్రామ స్వరాజ్య సూపరి పాలన వ్యవస్థ కు తగిన విధంగా పాలకవర్గం పనిచేయడం అభినందనీయమని అన్నారు. మాజీ ఎమ్మెల్యేలు కొండబాల కోటేశ్వరరావు, నల్లగట్ల స్వామిదాస్, మొండితోక జగన్మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ మధిర నియోజకవర్గ కేంద్రంలో అభివృద్ధిని చేసేందుకు మొండితోక కుటుంబానికి ప్రజలు రాజకీయ పక్షాలు అందించిన తోడ్పాటు ఆదరణలు మరువలేనివని, వారు మధిరతో ఉన్న



అనుబంధాలను పంచుకున్నారు. చివరగా మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మాట్లాడుతూ ఉపాధ్యాయురాలుగా పనిచేసిన తనకు కేసిఆర్ నేతృత్వంలో ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కిందని అన్నారు. తనకు సహచర కౌన్సిలర్లు జిల్లా ప్రజా ప్రతినిధులు అందరూ సహాయ సహకారాలను తోడ్పాటును అందించి మధిర అభివృద్ధికి తన హయాంలో కృషి చేశారని, అన్నారు. ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా ఉన్న మల్లు భట్టి విక్రమార్క కూడా ఏడాదికాలంగా మున్సిపాలిటీ అభివృద్ధికి తన సహాయ సహకారాలను అందిస్తూ ప్రోత్సహించడం తాను చేసుకున్న అదృష్టమని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విద్యాలత వెంకటరెడ్డి మాట్లాడుతూ అన్ని పక్షాలు సహాయ సహకారాలు అందించి ప్రజల మనసుల్లో తాము చేసిన అభివృద్ధి పనులకు సముచిత స్థానం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ రాజకీయాలకతీతంగా ఒక సుప్రభావ వాతావరణాన్ని కల్పిస్తూ సమన్వయంతో పాలనను అందించిన మున్సిపల్ పాలకవర్గాన్ని అభినందించారు. కార్యక్రమం లో చివరగా ముఖ్య అతిథులతో పాటు చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు రాజకీయ నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభిమానులు ఘనంగా దుశాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు

## వైద్య ఉద్యోగుల డైరీని ఆవిష్కరించిన డీఎంహెచ్‌వో

**కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:**

తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్1 (ఐఎన్‌టీయూసీ) నూతన సంవత్సరం డైరీని డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. అధ్యక్ష, కార్యదర్శులు సుశీల, ధనలక్ష్మీల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్య ఉద్యోగులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



అనంతరం డీఎంహెచ్‌వోను సన్మానించారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## మోడల్ విలేజ్ గా గార్లపాడు ఎంపిక

**బోనకల్, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆదివారం నుండి అమలు చేయనున్న సంక్షేమ పథకాలకు సంబంధించి తొలి రోజు మండలంలో ఒక గ్రామాన్ని పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అర్హత ధ్రువీకరణలను అందజేయనున్నారు. దీనిలో భాగంగా బోనకల్ మండలంలో గార్లపాడు గ్రామాన్ని ఎంపిక చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆ గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా ను అధికారులు అందించనున్నారు. గార్లపాడు మోడల్ విలేజ్ గ్రామంగా ఎంపిక చేయటం పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. –

## ఘనంగా ఓటర్ల దినోత్సవం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 25 - ప్రభాతవార్త:**



జిల్లా గ్రంథాలయ ఆవరణలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గ్రంథాలయ కార్యదర్శి అర్జున్ ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ ప్రజలమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రజాస్వామ్య ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతాయని, మతం, జాతి, కులం, వర్గం, భాష, ఇతర ఒత్తిళ్లకులోను కాకుండా నిర్భయంగా ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జ్ నవీన్ కుమార్, గ్రంథ పాలకురాలు మణిమృదుల, గ్రంథ పాలకులు నాగన్న, విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## విద్యార్థులు విద్యారంగంతో పాటు క్రీడారంగంలో రాణించాలి...





**కామేపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**

విద్యార్థులు ప్రాథమిక దశ నుండే విద్యారంగంతో పాటు క్రీడారంగంలో రాణించాలని ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కామేపల్లి మండలం టేకులతండా ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం క్రీడా పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు రాజేశ్వరి, రాజా నాయక్, కిషన్ నాయక్‌ల సారథ్యంలో



విద్యార్థులకు పరుగు పందెం, క్యారం, కబడ్డీ, తాడట, స్పూన్, బస్తా ఆట నిర్వహించారు. విద్యార్థులు ఆయా పోటీలలో చురుకుగా పాల్గొని ప్రతిభను చాటిచెప్పారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఉ ఎా ద.ా్య య్ ఖ ల ం అభినందించారు. వారి ప్రతిభను ప్రశంసించారు. రిపబ్లిక్ డే వేడుకలను పురస్కరించుకొని పాఠశాలను శోభాయమానంగా అందంగా తీర్చిదిద్దారు.

# డ్రాప్ అవుట్‌లను తగ్గించేందుకే విద్యాపర్యవేక్షణ కమిటీలు

**-విద్యార్థుల నమోదు హాజరు శాతం పెంచేందుకు విద్యాపర్యవేక్షణ కమిటీలు నియామకం**

**-నర్సాపురం హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

డ్రాప్ అవుట్ విద్యార్థుల సంఖ్యను తగ్గించి నూరు శాతం పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టినట్లు నర్సాపురం పాఠశాల కాంప్లెక్స్ హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు శనివారం తల్లిదండ్రులకు తెలిపారు. నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలలో బడికి రాని పిల్లలను బడికి తీసుకురావడం, బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలకు తీసుకువచ్చే చర్యలు




చేపట్టామని, అందుకు గాను గ్రామస్థాయి విద్యపర్యవేక్షణ కమిటీలు నియమించి కమిటీల ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థులకు గ్రామస్థాయిలో కౌన్సిలింగ్ నిర్వహించి విద్యార్థుల హాజరుశాతం పెంచే ప్రయత్నాలు చేస్తున్నామని, వారానికి ఒక సారి పాఠశాలకు వచ్చే విద్యార్థుల గ్రామాలకు కమిటీలో ఉన్న ఉపాధ్యాయులు వెళ్ళి విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశమై పిల్లలు బడికి రాకపోవడానికి గల కారణాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. అందుకు గాను పాఠశాలకు వచ్చే విద్యార్థుల గ్రామాల గ్రామస్థాయి విద్యపర్యవేక్షణ కమిటీలు నియమించనున్నట్లు ఆయన తెలిపారు. నర్సాపురంకు కే.సుజాత, ఎన్.సుకన్య, రేగుబల్లికి బీ.చైతన్య, ఆర్.పుష్పరాజ్, డబ్ల్యూఎల్ రేగుబల్లికు జీ.సుందరవేణి, జే.రాజేష్, ములకపాడుకు సీ.హెచ్.ఆదిలక్ష్మీ, ఎన్.రాధ, బైరాగులపాడుకు జయసింహా, పీ.రాంబాబు, లక్ష్మీనగరంకు బీ.అనిత, డీ.వెంకటలక్ష్మి, గంగోలు బీ.నర్సమ్మ, డీ.దేవమణి, రామకృష్ణపురంకు బీ.సీతామహాలక్ష్మి, డీ.దుర్గ, తూరుబాకకు పీ.రోజారాణి, బీ.సౌజన్యలతో పాటు పలువురు ఉపాధ్యాయులతో పాఠశాల హెచ్‌ఎం కూడా గ్రామసభలో వారానికి ఒకసారి పర్యటించి తల్లిదండ్రులు, విద్యార్థులతో సమావేశం అవుతున్నట్లు, బడికి రాని హాజరు తక్కువగా ఉన్న పిల్లల హాజరుశాతాన్ని తల్లిదండ్రులకు చూపించి వారిని మెప్పించి, వారికి అవగాహన కల్పించి విద్యార్థులు తిరిగి పాఠశాలకు వచ్చేలా ఈ కమిటీలు పనిచేస్తాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో డ్రాప్ అవుట్స్ తగ్గించి విద్యార్థుల హాజరు శాతం పెంచి విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు తల్లిదండ్రులకు ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు పీ.వీ.రమణ, హెచ్.అనిల్‌కుమార్, కే.బొర్రయ్య, ఎస్.కృష్ణ, పీ.తిరుపతిరావు, చిలకమర్తి శ్రీనివాసరావు, రత్నకుమారి, సాయికుమారి, సరోజిని, బీ.సునీత, పలువురు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐలయ్య మృతి ప్రజా పోరాటాలకు తీరని లోటు

**-సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*



భద్రాచలంసిపిఐ (ఎం) రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య మృతి ప్రజా పోరాటాలకు సిపిఎం పార్టీకి తీరని లోటు అని సిపిఐఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. శనివారం గుండెపోటుతో మృతి చెందిన కాసాని ఐలయ్య మృతికి సంతాపంగా స్థానిక బండారు చంద్రరావు భవనంలో ఐలయ్య చిత్రపటానికి పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శరత్ బాబు మాట్లాడుతూ సుజాతనగర్ పంచాయతీ సర్పంచిగా పార్టీ జిల్లా రాష్ట్ర నాయకుడిగా అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన ఘనత కాసాని ఐలయ్య కు దక్కుతుందని అన్నారు. నిస్వార్థ ప్రజా నాయకుడిగా ప్రజా పోరాటాల పెద్దదిక్కుగా ఉన్న ఐలయ్య అకస్మాత్తుగా మృతి చెందటం కార్యకర్తలను తీవ్ర దిగ్భ్రాంతి కి గురి చేసిందని అన్నారు. సుదీర్ఘకాలంగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన ఐలయ్య ఎన్నో విజయాలు సాధించారని కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ పరిసర ప్రాంతాలలో ఇండ్ల పోరాటాలు నిర్వహించి పేదలకు ఇల్లు ఇచ్చిన ఘనత ఐలేఖ దక్కుతుందని అన్నారు. ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురైన పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ రాష్ట్ర మహాసభలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో గుండెపోటుతో ఐలయ్య మృతి చెందటం విచారకరమని రాష్ట్ర మహాసభలో సైతం ఐలయ్యకు నివాళులు అర్పిస్తున్నామని శరత్ బాబు స్పష్టం చేశారు. ఈ సంతాప సభకి పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు అధ్యక్షత వహించగా సంతోష్ కుమార్, లీలావతి, జీవనజ్యోతి,కుంజా శీను, అజయ్ కుమార్, ఎంవిఎస్ నారాయణ, కొరడా శ్రీనివాసరావు, రాయల రాములు, బి జి ఎల్ పి దాసు ,మురళీకృష్ణ, ముత్తయ్య పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే డా.తెల్లం జన్మదిన వేడుకలు

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలం లోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ జన్మదిన వేడుకలను టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ , మండల అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ,పోలిన లంక రాజుల నేతృత్వంలో జరిపారు. మండల నాయకులు కార్యకర్తలు తెల్లం వెంకట్రావు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో, బూరుగడ్డ బసవయ్య, కుమార్ రాజా, మడకం పద్మ, ఇందల బుచ్చిబాబు,తడికల లాలయ్య, ఇర్ప శ్రీనివాస్, ముమ్మినేని అరవిందు, బ్రహ్మానంద రెడ్డి,పటేల్ వెంకటేశ్వర్లు, ఇర్ప వసంతు ఈశ్వర్, సిరి వరపు శివకుమార్, గుండెపుడి భాస్కరరావు, తాటి రామకృష్ణ, సాల్మన్ రాజ్,,కోడి రెక్కల వెంకట్, చంటి, ముత్యాల వరప్రసాద్, కాకర్ల బాబీ, యాలం రమేష్ లోహిత్, పండు, గోసుల మురళి,రావుల సతీష్, పొగాకు సత్తిబాబు,భాస్కరు, వర ప్రసాదు, అలవాల సతీసు, మచ్చ రాజా, రామ్మూర్తి, భద్రం, కర్రీ సంతోష్, చింతయ్య, సుమన్,కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రుంజా రాజా తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీవో రాహుల్ కు స్పెషల్ అవార్డ్

**-గవర్నర్ చేతులమీదుగా అవార్డు స్వీకరణ**

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ప్రత్యేక అవార్డును అందుకున్నారు. హైదరాబాదులో శనివారం జరిగిన 15వ నేషనల్ ఓటర్ల దినోత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా పిఓ రాహుల్ అవార్డు స్వీకరించారు. 2024 పార్లమెంట్ ఎన్నికల సందర్భంలో బెల్లంపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ గా బి.రాహుల్ విజయవంతంగా నిర్వహించిన విధులకు గాను ఈ ప్రత్యేక అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ నుంచి ప్రత్యేక అవార్డును అందుకున్న భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్‌ను ఐటీడీఏ అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన అభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ ద్వారా ఎంతగానో కృషి చేస్తున్న పిఓ రాహుల్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.




## ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

**-ఓటు హక్కు పై అవగాహన ర్యాలీలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి**

*మణుగూరు,ప్రభాతవార్త,జనవరి 25:*



మణుగూరు మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో శనివారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మణుగూరు పట్టణంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం మణుగూరు డీఎస్పీ వి. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రతిఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని,18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు.ఓటు రాజ్యాంగం మనకు ఇచ్చిన వజ్రాయుధన లాంటిదని అన్నారు.తొలుత మణుగూరు తహసీల్దార్ కార్యాలయం నుండి మొయిన్ సెంటర్ వరకు అక్కడ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసీల్దార్ వి. రాఘవరెడ్డి,ఎంపీడీవో టీ.శ్రీనివాసరావు, సీఐ సతీష్‌కుమార్,ఎస్సై మేడా ప్రసాద్, విద్యార్థులు, పోలీస్,రెవెన్యూ,బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారులుగా ముగ్గురు ఎంపిక

*తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త*





స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన ముగ్గరికి గణతంత్ర వేడుకల సందర్భంగా అవార్డులకు ఎంపిక య్యారు. ఎఎస్ఓగా విధులు నిర్వహిస్తున్న మధు, కల్లూరు ఇంఛార్జి ఎఎస్ఓగా పనిచేస్తూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆరు పథకాలు కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించినందుకు ఎంపిక కాగా, భరత్ ఏడాది నుంచి సర్వేయర్‌గా పనిచేస్తూ జఠల సమస్యలను కూడా పరిష్కరించడంతో పాటు అసైన్డ్ భూములు సర్వే నిర్వహించినందుకు ఉత్తమ సర్వేయర్‌గా ఎంపిక కాగా ధరణి ఆపరేటర్‌గా గుగులోత్ రవి కూడా గణతంత్ర వేడుకల సందర్భంగా ఉత్తమ ఆపరేటర్‌గా ఎంపికయ్యారు. ఇటీవలే కల్లూరు నుండి తల్లాడ బదిలీపై వచ్చి ధరణి ఆపరేటర్‌గా తన వంతుగా సమర్ధవంతంగా విధులు నిర్వహించడం పట్ల ఆయన కూడా ఉత్తమ ఆపరేటర్‌గా ఎంపిక కాగా తహశీల్దార్ ఏ. వనజ, సీనియర్ అసిస్టెంట్ స్టాలిన్, గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, సిబ్బంది అభినందించారు. ఖమ్మంలో నేడు మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా వీరు ఆవార్డులు అందుకోనున్నారు.

## ప్రాణం విలువ తెలుసుకో.. పోతే మళ్లీ రాదు

**-సంగం వెంకట పుల్లయ్య, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్**

*భద్రాచలం క్రైం, ప్రభాతవార్త :*

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా భద్రాచలం ఆర్టీఏ యూనిట్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన దరఖాస్తుదారులకు మరియు వివిధ వాహనాల డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.ఈ సందర్భంగా వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, అజాగ్రత్త, నిర్లక్ష్యం, అతివేగం వంటి కారణాలతో వాహనదారులు అనేక ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఒకరి నిర్లక్ష్యంతోనే చాలా మంది ప్రాణాలను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరూ "ప్రాణం విలువ తెలుసుకో.. పోతే మళ్లీ రాదు" అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా నియమాలు పాటిస్తూ, కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, భద్రంగా ప్రయాణం చేయాలి అని డ్రైవర్లకు సూచనలు ఇచ్చారు. ద్విచక్ర వాహనం మీద ప్రయాణం చేయువారు హెల్మెట్, కార్లు ప్రయాణం చేయువారు సీట్ బెల్ట్ తప్పకుండా ధరించి.. తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రవి,డ్రైవర్లు పాల్గొన్నారు.



# ఫిబ్రవరి 7న మాదిగల గిన్నిస్ బుక్ రికార్డుకు సన్నద్ధం

**వెయ్యి గొంతుకలు... లక్ష డప్పులు ఒక చరిత్రాత్మకం**

**హైదరాబాద్ కు మాదిగ సోదరులు భారీగా తరలిరావాలి**

**మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ పిలుపు**



**ఖమ్మం జనవరి 25, ప్రభాత వార్త:** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన వెయ్యి గొంతుకలు... లక్ష డప్పులు ఒక చరిత్రాత్మకం కాబోతుందని, ఈ మహా ఘట్టం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులో చోటు లభించే అవకాశం ఉందని మాదిగ జర్నలిస్టు ఫోరం జాతీయ ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ పేర్కొన్నారు. కోణార్క్ హోటల్లో శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం ఆత్మీయ సమావేశం చెరుకుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిప్పారపు లక్ష్మణ్ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణను అన్ని రాష్ట్రాలలో అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా కూడా తెలంగాణలో అమలు చేయడం లేదని, అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో అమలు చేసి చూపిస్తామని చెప్పి ఇచ్చిన హామీని అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాలుగా మాదిగ జాతి అడుగడుగునా అనేక అవరోధాలు ఎదుర్కొంటూ వస్తున్నారని, మాదిగలకు న్యాయం చేయాల్సిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరింత అవమానాలకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం జె ఎఫ్ జాతీయ అధ్యక్షులు మాతంగి దాస్ మాట్లాడుతూ.. హైదరాబాద్ లో ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతుకలు... లక్ష డప్పుల కార్యక్రమం కనీ విని ఎరగని రీతిలో జరగబోతుందని, ప్రతి మాదిగ బిడ్డ భుజాన డప్పు వేసుకొని హైదరాబాద్ కు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. చేతికి అందే ఫలాలు కొందరు వ్యక్తులు అందకుండా అడ్డుపడుతున్నారని, ఎవరెన్ని ఆటంకాలు సృష్టించిన అంతిమ విజయం మందకృష్ణ మాదిగ దేనిని అన్నారు. ఎవరెన్ని ఆటంకాలు సృష్టించిన దానిని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని, ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పుల వెయ్యి గొంతుకల కార్యక్రమం కనువిప్పు కాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం లక్షలాదిగా హైదరాబాద్ కు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ సుంచు అశోక్. మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్, జాతీయ కార్యదర్శి చాటింపు అశోక్, జాతీయ సలహాదారుడు గుంజలూరి దేవేందర్, నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీందర్ ,రాష్ట్ర నాయకులు గద్దేటి రమేష్ బాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి శ్రీనివాసరావు. కార్యదర్శి దాన కరుణ, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు దేవా, మట్టి దేవేందర్, శ్రీనివాస్, సైదులు, మేడి రమేష్, ప్రభాకర్ రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు





ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



## స్తంభాద్రి డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఆవిర్భావం

**ఖమ్మం, జనవరి 25, ప్రభాతవార్త :** డెస్క్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్తంభాద్రి డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఆవిర్భవించింది. ఖమ్మం మమత రోడ్డులోని విన్ ఫీల్డ్ పాఠశాల ఆవరణలో శనివారం వివిధ పత్రికల డెస్క్ జర్నలిస్టుల సమావేశం జరిగింది. ప్రధాన పత్రికల ఎడిషన్ ఇంచార్జిలతో పాటు, సబ్ ఎడిటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డెస్క్ జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఖమ్మం నగరంలో ప్రభుత్వ ఇళ్ల స్థలాలకు సంబంధించి హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు, ప్రెస్ క్లబ్ సభ్యత్వం తదితర అంశాలపై కార్యాచరణ రూపొందించాలని నిర్ణయించారు. కొందరు యూనియన్ నాయకులు డెస్క్ జర్నలిస్టుల పట్ల చూపిస్తున్న అకారణ వివక్షను సమావేశం ఖండించింది. వర్కింగ్ జర్నలిస్టు చట్టం ప్రకారం డెస్క్ జర్నలిస్టులు అన్ని సంక్షేమ పథకాలకు అర్హులని పేర్కొంది. అక్రిడిటేషన్ కార్డులతో పాటు అర్హత వున్న డెస్క్ జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీలో సభ్యత్వం పునరుద్ధరించడంలో జాప్యం చేస్తుండటంపై సమావేశం ఆక్షేపణను, అసంతృప్తిని వ్యక్తం చేసింది. భవిష్యత్ కార్యాచరణను ప్రకటించేందుకు త్వరలో మరోమారు సమావేశం నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కాగా తమ ఫోరం ఏ యూనియన్ కు అనుబంధం కాదని, పూర్తిగా తటస్థంగా ఉండి సమస్యల పరిష్కారానికి పోరాడుతుందని సమావేశం పేర్కొంది. అలాగే జర్నలిస్టుల ఉమ్మడి సమస్యలపై యూనియన్లు నిర్వహించే పోరాటాల్లో క్రియాశీలకంగా పాల్గొనాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో ఎడిషన్ ఇంచార్జిలు శంకర్ రావు శెంకేసి (ఆంధ్రజ్యోతి), జి. కేశవ్ కుమార్(సాక్షి), పి. వెంకటప్పయ్య (నమస్తే తెలంగాణ), కొల్లు రాజేశ్, కొమ్మినేని ప్రసాదరావు, కాంకూరి వెంకటేశ్వరరావు, కృష్ణ మోహన్, పాల రమేష్, బాలకృష్ణ, బి. రాంబాబు, పి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన కోర్టు ను ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు

**ఖమ్మం లీగల్, ప్రభాతవార్త**

శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఖమ్మం కోర్టు ఆవరణలో నూతన కోర్టు ను రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి మరియు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కోర్టును ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తులు జస్టీస్ సుధా, జస్టీస్ నగేష్ భీమపాక, జస్టీస్ కే.శరత్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు జి. రాజగోపాల్, కె. ఉమాదేవి, వి. అపర్ణ, ఎం. అర్చన, జి. రాంప్రసాద్ రావు, శీనయ్య, బి. నాగలక్ష్మి, కె. దీప, బి. రజని, ఏ.బిందుప్రియా, వి. మాధవి, ఆర్. శాంతిలత, ఎం. కల్పన, వి. శివరంజని, బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ ఖమ్మం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరేళ్ళ శ్రీనివాసరావు, కార్యదర్శి చింతనిప్పు వెంకట్, కార్యవర్గ సభ్యులు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంపై బురద చల్లడం మానుకోవాలి

**రాయల, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**

ప్రజల ఆదరణ పొంది ఏడాదిలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పదేళ్లపాటు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని బయటకు తెస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అన్నారు. అటువంటి ప్రభుత్వంపై ఆ రాష్ట్ర ఆర్థిక స్థితిని ఘోరంగా ధ్వంసం చేసిన పార్టీ ప్రజా ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నాన్ని మానుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజారంజక పాలన అందిస్తుందన్నారు. ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరావు మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కలిసి కట్టుగా రెండు కళ్ళలాగా పనిచేస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ , రాష్ట్ర అభివృద్ధిని మొదటి స్థానంలోకి తీసుకు రావటానికి శక్తి మేరకు ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాలి మాటలు మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు.. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ... రాష్ట్ర పరిస్థితిని పదేళ్ల పరిపాలనలో అతలాకుతలం చేసి ఆర్థికంగా దెబ్బతీసి రాష్ట్రాన్ని దోచుకు తిన్న బిఆర్ఎస్ నాయకులు ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కామేపల్లి పిఏసిఎస్ చైర్మన్ పుచ్చకాయ ల వీరభద్రం, మహిళా, సేవాదళ్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఐ ఎన్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి యాకూబ్ పాషా, జిల్లా , ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి సూర్య నారాయణ, నగర ఐ ఎన్ టి యు సి, ఓబీసీ సెల్ అధ్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్, పర్వత శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మున్సిపల్ రెవెన్యూ మేళాకు విశేష స్పందన

**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 25 ప్రభాతవార్త**



ఖమ్మం నగర పాలక సంస్థ నందు ఇంటి పన్ను పంపు పన్ను సంబంధిత సమస్యల కొరకు శనివారం ప్రత్యేక రెవెన్యూ మేళా ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రెవెన్యూ మేళాలో రెవెన్యూ తప్పులు సవరణ ఇంటి నెంబర్స్ ఎవరైనా ఇంటి పన్ను నమోదులో తప్పులు గురించి ఇంటి పన్ను ఎక్కువగా పడిన వారి సమస్యల పరిష్కారం గురించి డబ్బులు ఇంటి నెంబర్ నమోదు చేసిన వారి సమస్యలు పరిష్కారాలు పంపు పనులు ఏర్పడిన సమస్యల పరిష్కారం గురించి దరఖాస్తులు స్వీకరించడమైనది రెవెన్యూ మేళాకు 80 దరఖాస్తులు రాగా, వాటిలో ఓనర్ నేమ్ మార్పు, ము టేషన్, డబుల్ ఎంట్రీ, హౌస్ నెంబర్ కరప్షన్, డిమాండ్ నోటీస్, డబుల్ ఎంట్రీ, వాటర్ కనెక్షన్ కొరకు, వాటర్ కనెక్షన్ తొలగింపు తదితర దరఖాస్తులకు సంబంధించి 80 దరఖాస్తు రావడం జరిగింది. ఇట్టి దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కార అయ్యేలా చర్యలు తీసుకుంటామని కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలియజేయడం జరిగినది.

## పాండురంగాపురంలో రోడ్డు మీద కట్టిన ర్యాంపుల తొలగింపు



**ఖమ్మం కార్పొరేషన్ జనవరి 25 ప్రభాత వార్త**

నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఆదేశాలనుసారం శనివారం పాండురంగాపురంలోని రోడ్డు మీద కని కట్టినటువంటి ర్యాంపులు మరియు పూల మొక్కల కోసం వేసినటువంటి కుండీలు గద్దెలను టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 డివిజన్లోని ప్రజలందరూ వారి ఇంటి ముందు రోడ్డు మీద ఉన్నా రాంపులు కానీ పూల మొక్కల కోసం కుండీలు గద్దెలు గాని కూర్చోవడానికి ప్రత్యేకించి దిమ్మలు నిర్మించటం వల్ల రహదారులన్నీ చిన్నగా ఏర్పడటంతో వాహనదారులకు ఇబ్బంది కలుగుతుంది, కనుక రోడ్డు చిన్నగా అవుతుంది. అలా పూల దిమ్మెలు కట్టడం వల్ల ఆ మట్టి అంతా కాలవలోకి పడి కాలువలు పూడుకపోయి నీరు పోకుండా ఉంటుంది అంతే కాలువలు శుభ్రం చేయటానికి కూడా ఇబ్బంది ఏర్పడుతుంది. అందువల్ల ఎవరు రోడ్డుమీదికని దిమ్మెలు కానీ పూలకుండీలకి ప్రత్యేకించి కుండీలు కానీ సైడ్ కాలువలు మీద రోడ్డుమీద కానీ నిర్మించోద్దని తెలియజేయడం జరిగినది ఒకవేళ ఎవరైనా అలా నిర్మిస్తే స్వచ్ఛందంగా వారు ఎవరి వారు తొలగించుకోవాలని కమిషనర్ నగర ప్రజలను కోరారు.




# మణుగూరు మున్సిపాలిటీని ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతా

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*
మణుగూరు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధిలో ఆదర్శనీయంగా తీర్చిదిద్దుతానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరుమున్సిపాలిటీలోని ఆదర్శనగర్, మామిడిచెట్లగుంపు, ఆదివాసీనగర్ ప్రాంతాలలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి



చేయడం జరుగుతుందన్నారు. అంతర్గతరోడ్లు, డ్రైనేజీలు నిర్మించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు తయారుచేయడం జరిగిందన్నారు. ప్రతి వార్డులో డ్రైన్లు, అంతర్గతరోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఎక్కడ ఏసమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే పరిష్కరిస్తానన్నారు. మున్సిపాలిటీ అధికారులు ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలని డ్రైన్లను శుభ్రంచే యించాలని అన్నారు. మణుగూరు తహశీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మణుగూరు మండల, పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, మహిళా మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉత్తమ అధికారిగా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ ఉత్తమ అధికారిగా ఎంపికయ్యారు. మణుగూరు ఏరియాలో 2021 నుంచి డీజీఎం(పర్సనల్)గా విధులు నిర్వహిస్తూ అంకితభావంతో సంస్థ అభివృద్ధికోసం పాటుపడుతూ సంక్షేమ విభాగానికి సంబంధించిన అన్ని సమస్యలను సకాలంలో పరిష్కరిస్తూ ఏరియా పారిశ్రామిక ప్రశాంతతను కాపాడటంలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. యాజమాన్యం అన్నిఅంశాలను పరిగణలోకి తీసుకొని డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌ను ఏరియా ఉత్తమ అధికారిగా ఎంపికచేసి ఈ నెల 26న రిపబ్లిక్‌డే సందర్భంగా కొత్తగూడెంలో జరిగే ప్రధాన వేడుకల్లో సింగరేణి సీఅండ్ఎండీ చేతులమీదుగా బహుమతి, సన్మానాన్ని అందుకోనున్నారు. మణుగూరు ఏరియా ఉత్తమఅధికారిగా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ ఎంపికకావట్ల ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏరియా అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తంచేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఈ నెల 28న పీడీఎస్‌యూ సభను విజయవంతంచేయాలి

**- ప్రచారకరపత్రాలను ఆవిష్కరించిన నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*



ఈ నెల 28న ఖమ్మంలో జరగనున్న రెండు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ)ల ఐక్యతసభను విజయవంతం చేయాలని కోరుతూ మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆ సంఘం నాయకులు ప్రచార కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు ప్రణయ్‌కుమార్, మహేష్, నవీన్, ఉదయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్ల ఆందోళన

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా నుంచి భద్రాద్రి థర్మల్ పవర్‌ప్లాంటు(బీటీపీఎస్)కు బొగ్గు రవాణా చేస్తున్న కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మణుగూరు లారీ యజమానులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ నెల 16న సమ్మె నోటీసు కూడా అందజేయడం జరిగిందన్నారు. ఈ నెల 21న ట్రాన్స్‌పోర్టు బిల్లులు ఇస్తామనిచెప్పినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు ఇవ్వలేదన్నారు. ఈ నెల 27న బిల్లులు చెల్లించకుంటే 28 నుంచి నిరవధికసమ్మె నిర్వహిస్తామని వారు తెలిపారు. లారీఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఈర్ష్య పడుతున్న బీఆర్ఎస్ నాయకులు

**- మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుల పీర్నాకి నవీన్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*




అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రప్రభుత్వం 4సంక్షేమ పథకాలను ఒకేసారి అమలుచేస్తుండడంతో నిరుపేద ప్రజల ఆకాంక్ష రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు వంటి కలలు నెరవేరబోతుండడంతో తట్టుకోలేక బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఈర్ష్య పడుతున్నారని మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్ అన్నారు. ఆయన శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలన గ్రామసభల్లో 4పథకాల అమలుకోసం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడంతో చూసి తట్టుకోలేక బీఆర్ఎస్‌పార్టీ నాయకులు బెంగపెట్టుకుంటున్నారని అన్నారు. మణుగూరు పట్టణంలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం చుట్టూ ప్రత్యేకంగా గ్రిల్స్ ఏర్పాటుచేయడంతో దళిత సంఘాలు హర్షం వ్యక్తం చేస్తుంటే అసమర్థ బీఆర్ఎస్‌పార్టీ నాయకులు తట్టుకోలేక నిందలువేస్తున్నారన్నారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకోవాలని ఆయన హెచ్చరించారు. మణుగూరు మండల పట్టణ కాంగ్రెస్‌పార్టీ నాయకులు శివసైదులు, టి.సుబ్బారెడ్డి, కూచిపూడి బాబు, పోలమూరి రాజు, గుడిపుడి కోటేశ్వరరావు, పాతూరి వెంకన్న, గాండ్ల సురేష్, కూరపాటి సౌజన్య, త్రిమూర్తులు, యాకూబ్ అలీ, వెంకట్రావు, మహబూబ్‌లు పాల్గొన్నారు.

## డీజీఎం(పర్సనల్) సలగల రమేష్‌కు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ సింగరేణి ఉత్తమ అధికారిగా ఎంపికైన సందర్భంగా ఏరియా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయూనియన్ ఏరియా నాయకులు మంగీలాల్ మాట్లాడుతూ.. గత 14సంవత్సరాలుగా వివిధహోదాల్లో డీజీఎం(పర్సనల్) సలగల రమేష్ విధులు నిర్వహిస్తూ ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించారని, ఉత్తమ అధికారిగా ఎంపికవడం ఎంతో సంతోషంగా ఉందని ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఏరియా కాంట్రాక్టు కార్మికులు అమృతరావు, గురుమూర్తి, జి.నాగేశ్వరరావు, సాంబయ్య, గోపీ, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*




మణుగూరు పట్టణంలోని మాంటిస్సోరి సత్యభాస్కర హైస్కూలు విద్యార్థులు జాతీయస్థాయి చెస్‌పోటీలలో తమ సత్తాచాటారు. ఆంధ్రప్రదేశ్ పెద్దాపురంలో ఆలిండియా చెస్‌ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుంచి 21వరకు జరిగిన అండర్ 19కేటగిరీలో 13వ జాతీయస్థాయి స్కూల్ చెస్ ఛాంపియన్ షిప్‌లో 3వస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు ఆ స్కూలు ప్రిన్సిపాల్ ఐజాక్ థామస్ శనివారం తెలిపారు. ఈ పోటీలలో వి.సాత్విక్ అత్యంత ప్రతిభకనబరిచి విజేతగా నిలిచినట్లు తెలిపారు. అదేవిధంగా పూనెలో 37వ నేషనల్ చెస్‌లో జాతీయస్థాయిలో 28వ స్థానం, విజయవాడలో జరిగిన భారతీయనవీన క్రీడాఉత్సవ్ కార్యక్రమంలో అండర్ 19కేటగిరీలో 2వస్థానం, హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో జరిగిన జాతీయస్థాయి ఎంపికకు జరిగిన స్టేట్ సెలక్షన్‌లో ప్రథమస్థానంలో నిలిచినట్లు ఈసందర్భంగా విద్యార్థులను అభినందించినట్లు ఆయన తెలిపారు.

## దివ్యాంగులకు చెక్కుల పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 25 :*



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు శనివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా ఆళ్లపల్లి, గుండల మండలాలకు చెందిన ముగ్గురు దివ్యాంగులకు ఒక్కొక్కరికీ రూ.50వేల చొప్పున రూ.1.50లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి, గుండాల మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఎస్కే.ఖదీర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రాములోరి నిత్యాన్నదానానికి విరాళం

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :*
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో శనివారం నిత్యన్నదానానికి భక్తులు విరాళాలు అందించారు. కృష్ణాజిల్లా గుడివాడ వాస్తవ్యులు సర్వసూరి శాస్త్రీ రామలక్ష్మి దంపతులు 1లక్ష 5,0000 రూపాయలు అన్నదాన నిమిత్తం, ఖమ్మం జిల్లా మధిర వాస్తవ్యులు రంగ వెంకటేశ్వర్లు సుగుణావతి దంపతులు స్వామివారి అన్నదాన నిమిత్తం 1లక్ష 16 రూపాయలు విరాళంగా ఆలయ ఈవో రమాదేవికి అందించారు. వీరికి వేద పండితులు వేదాశీర్వచనము నిర్వహించి మూలవిరాటుల దర్శింపజేసి గోత్రనామాలతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికుల సభను జయప్రదం చేయండి:



**టేకులపల్లి ,ప్రభాతవార్త:**

టేకులపల్లి, సింగరేణి హైటెక్ కాలనీ సివిల్ ఆఫీస్, కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద, ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండో మహాసభకు ముద్రించిన, కరపత్రాల ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ సభలో టి యు సి ఐ టేకులపల్లి ఏరియా కార్యదర్శి, జరుపుల సుందర్, కాంట్రాక్ట్ వర్కర్స్ ఏరియా నాయకుడు షేక్ షఫీ పాల్గొని మాట్లాడుతూ,.... ఈనెల 31న ఎల్లన భవనం ఇల్లందులో జరుగు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల మహాసభకు సింగరేణి కాంటాక్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో గత ఏడేళ్లుగా సింగరేణిలో కాంటాక్ట్ కార్మికుల వేతనాలు పెరుగుదల లేక కార్మికుల కుటుంబాలు ఇబ్బంది పడుతున్న సమస్యల మీద, 2021 నుండి కార్మికుల జీతం నుండి కట్ చేసిన సీఎం పీఎఫ్ లెక్కలు చూపకపోవడం వలన, కార్మికులు డ్యూటీకి రాకపోతే పెనాల్టీలు వేస్తున్న దానిపై చర్చించి, పోరాట రూపాలను ఎంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు. కార్మికులు మహాసభకు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది. శివయ్య, సూర్య, నాగమణి, జ్యోతి, బాలు, ఉప్పలయ్యా, సలీం, ప్రసాద్, ఎర్రమ్మతదితరులు పాల్గొన్నారు.


# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం

**- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి**

**కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవం నుంచి నాలుగు నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై మాట్లాడుతూ... గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజాపాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. 4 నూతన పథకాల లాంచింగ్‌లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. 4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని,





వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గ్రామసభలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. నూతనంగా 45 వేల 332 రేషన్ కార్డు దరఖాస్తులు, 38 వేల 369 ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, 1121 రైతు భరోసా దరఖాస్తులు, 15,672 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తులు మొత్తం 1,00,494 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. 4 నూతన పథకాల లాంచింగ్‌కు ప్రభుత్వ ఆదేశాల మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మీ, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ అయిన ఏపీఎం కట్ట సురేంద్రబాబుకు ఘన సన్మానం

**కామేపల్లి,జనవరి 25 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలంలో సుదీర్ఘకాలం పాటు ఏపీఎంగా పనిచేసి బోనకల్లుకు బదిలీ అయిన కట్ట సురేంద్రబాబును శనివారం ఘనంగా సన్మానించారు. స్దానిక సెర్ప్ కార్యాలయంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్‌లు, మండల సమైక్య ప్రతినిధులు, పొదుపు సంఘాల మహిళలు కట్ట సురేంద్రబాబుకు శాలువా కప్పి పూలమాలతో సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఇక్కడ సుమారు ఏడున్నర సంవత్సరాల పాటు బాధ్యతాయుతంగా సమర్దవంతంగా విధులు నిర్వహించి వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సీసీలు కటికోల వీరభద్రం, పెరుగు మల్లయ్య, ఇనపనూరి ప్రసాద్, కాశీమల్ల సరోజిని, పి. శ్రీనివాసరావు, ఎన్. వీరయ్య, మహిళా ప్రతినిధులు సబిత, నర్మదా, జ్యోతి, గ్రామ దీపికలు సైదులు, మాన్సింగ్, ఆనందరావు, రాంజీ, భరత్, గోపి తదితరులు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## నిరుపేద ముద్దాయిలకు ఉచిత న్యాయం: జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి




**ఇల్లందు, జనవరి 25, ప్రభాతవార్త:**

నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న నిరుపేద ముద్దాయిలకు కోర్టు ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామని జడ్జి, ఇల్లందు మండల న్యాయ సేవా సమితి చైర్మన్ కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. శనివారం ఇల్లందు సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు క్షణికావేశంలో నేరాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి మార్చేందుకు ప్రతి ఒక్కరికి న్యాయ అవగాహన చాలా అవసరమని తెలిపారు. ముద్దాయిలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. సమాజానికి ఉపయోగపడే పౌరులుగా మారడానికి, మార్గదర్శకంగా ఉండే ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ సదస్సులో బార్ అసోసియేషన్ కార్యదర్శి కే. ఉమామహేశ్వరరావు, జైలు సూపరింటెంట్ చంద్రశేఖర రావు, సాంబ, శ్రీనివాస్, నవీన్ తదితరులు ఉన్నారు.

## ఓటుతోనే ప్రజాస్వామ్యం నిలబడుతుంది..



**ఇల్లందు, జనవరి 25, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు వేసినప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వర రావు అన్నారు. శనివారం కళాశాలలో జరిగిన జాతీయ ఓటరు దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలను ప్రశ్నించాలంటే ఓటు వేయాల్సిందే అన్నారు. ప్రజాస్వామ్యం, ఎన్నికలపై యువతీ, యువకుల్లో ఆసక్తిని పెంచేందుకు 18 ఏళ్ల దాటిన వారిని ఓటు వేసేలా ప్రోత్సహించాలన్నారు. అందుకే ప్రతి ఏడాది జనవరి 25న ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నమన్నారు. ప్రస్తుతం సమాజంలో నెలకొన్న అవినీతి, కుళ్ళు రాజకీయాలను చూసి యువతకు ఓటు వేసే ఉద్దేశం తగ్గిపోతున్నది అన్నారు. అయితే నేనొక్కన్నే ఓటు వేయకపోతే ఏమవుతుందని భావంలో ఉండడం సరికాదన్నారు. నీటి చుక్కలన్ని కలిస్తేనే సముద్రం అవుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఓటు వేసినప్పుడే ప్రభుత్వాలను ధైర్యంగా ప్రశ్నించగలమని అన్నారు. మన ఓటు ద్వారానే ప్రజాస్వామ్య వ్యతిరేకులకు చుక్కలు చూపించ వచ్చని అన్నారు. మనం ఓటు వేసినప్పుడే సమాజంలో మార్పు వస్తుందనే విషయాన్ని గ్రహించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తోర్తి జాన్, విలియం ప్రసాద్, అధ్యాపకులు నీరజ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా నమస్కృతి వార్షికోత్సకోత్సవాలు

**చర్ల, ప్రభాతవార్త :**

చర్ల లోని గురుదేవ్ విద్యాలయంలో వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా మండల విద్యాశాఖాధికారి పరిటాల. వెంకటరమణ జ్యోతి ప్రజ్వలన చేసి, నమస్కృతి లోగోను ఆవిష్కరించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.ఈ.ఓ. పరిటాల వెంకటరమణ మాట్లాడుతూ గురుదేవ్ విద్యాలయం ఈ విధంగా నమస్కృతి అనే పేరుతో పాఠశాల వార్షికోత్సవం నిర్వహించడం ఈ కార్యక్రమాన్ని తల్లిదండ్రులకు అంకితం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని విద్యార్థులలో ప్రతిభను సాన పెట్టే విధంగా నిర్వహించే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని తెలిపారు .

## రాజీవ్ గాంధీ విగ్రహానికి మహర్దశ

దమ్మపేట,ఏజెన్సీ, జనవరి 25 (ప్రభాత వార్త :

స్థానిక మండల కేంద్రం లో గల మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం గతంలో ప్రధాన రహదారిపై ఉండగా రోడ్ల వెడల్పులో భాగంగా విగ్రహాన్ని సంత బజార్లో గల ఖాళీ స్థలంలో ఉంచారు. ఇంతకాలం రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు 10 సంవత్సరాల పాటు అధికారం లేకపోవడంతో అనాథగా వదిలేశారు.తిరిగి ఆదరణ లేకుండా ఉన్న విగ్రహాన్ని దమ్మపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ అధ్యక్షులు చిన్నంశెట్టి చిట్టిబాబు ఆధ్వర్యంలో సొంత బజారులోని విగ్రహాన్ని ఆర్ అండ్ బి రోడ్ పక్కకు ఏర్పాటు చేసి రంగులు వేయించారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు , అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో గట్ల సర్వేశ్వరరావు, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధం



కామేపల్లి,జనవరి 25 (ప్రభాతవార్త:

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే వజ్రాయుధమని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఏవో బి.తారాదేవి,హెచ్ఎం ఏ.శైల,లైబ్రేరియన్ ఎస్.లలితకుమారి అన్నారు.జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కామేపల్లిలో శనివారం భారీ ర్యాలీ,ప్రతిజ్ఞ,మానవహారం,ప్రదర్శన నిర్వహించారు.కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ర్యాలీ ప్రారంభమై గ్రామ ప్రధాన సెంటర్ వరకు సాగింది.పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు జాతీయ



ఓటర్లదినోత్సవంపై ఇండియా మ్యాప్,ఓటు ప్రధాన్యత చాటుతూ వేసిన రంగవల్లులు,చిత్రాలు ప్రతి ఒక్కర్నీ ఎంతగానో ఆకట్టుకున్నాయి.స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ లలితకుమారి సారథ్యంలో ఓటరు దినోత్సవం నిర్వహించారు.ప్రతిజ్ఞ కూడా నిర్వహించారు.ఓటు హక్కుపై అవగాహన కల్పించి చైతన్య పరిచారు.ఎన్నికల సమయంలో ఓటును పారదర్శకంగా వినియోగించుకుని మంచి పరిపాలన అందించే వారిని ఎన్నుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిటి రహీం,మండల పరిషత్ సూపరింటెంట్ టి.నరేందర్,మైలవరపుసాంబశివరావు,పంచాయితీ కార్యదర్శి నరసింహ,ఆర్ఐలు నక్రు నాయక్,విజయ,ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.లలితమ్మ,ఉపాధ్యాయులు ఎం.రమణ,బాలాజీ,రెవిన్యూ సిబ్బంది కన్నమాల శ్రీను,మోసం రవి,మదన్లాల్,బాస్సింగ్,గ్రామపెద్దలు దీవెల రంగయ్య,శీలపాక శేషయ్య,అంగన్వాడి టీచర డి.వసంత,తులసి తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

కామేపల్లి,జనవరి 25 (ప్రభాతవార్త:



కామేపల్లి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసారు. వేడుకలను పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, రైతువేదికలు,విద్యాసంస్థలను ముస్తాబు చేసి త్రివర్ణపతాకాల తోరణాలతో ముంచెత్తారు.జాతీయ నాయకుల విగ్రహాలకు సైతం రంగులు వేసి ముస్తాబు చేసారు.విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు.సాంస్కృతిక ప్రదర్శనల రిహార్సల్ కూడా నిర్వహించారు.ప్రజలు,ప్రజాప్రతినిధులు,రాజకీయ పక్షాల నాయకులు, విద్యార్థులు,గ్రామస్తులు,యువజనులు,ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని తహశీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఏవో బి.తారాదేవి,హెచ్ఎం ఏ.శైల,లైబ్రేరియన్ ఎస్.లలితకుమారి శనివారం కోరారు.

## మండల వాసులకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డుల ప్రధానం



అశ్వారావుపేట రూరల్, జనవరి 25 (ప్రభాతవార్త:

జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అశ్వారావుపేట మండల వాసులు గవర్నర్ జిష్ణుదేవ్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉమ్మల సరోజిని, యాట్ల సందీప్ రెడ్డిలు ప్రారంభంలో ఐటిడిఎ పిఓ ఆదేశాల మేరకు ఓటు హక్కు విలువ గురించి వెనుకబడిన కొండరెడ్ల కులస్థులకు అనే అంశంపై వివరించారు. వారు వివరించిన తీరుకు అభినందించిన గవర్నర్ ఆయన చేతుల మీదుగా ఇరువురిని ప్రశంసించి అవార్డులు అందజేశారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా మండల వాసులు అవార్డులు అందుకోవడం పట్ల మండల వాసులతో పాటు రెడ్డిగూడెం వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఇరువురిని అభినందిస్తున్నారు.

## ఘనంగా ఓటరు దినోత్సవ కార్యక్రమం



అశ్వారావుపేట టౌన్, జనవరి 25 (ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ఓటుప్రాధాన్యతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహశీల్దార్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రతీ ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన తరువాత ఓటుహక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత తెలుపుతూ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటరు దినోత్సవం పురస్కరించుకొని ఐటీడీఏ పాఠశాల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన, వకృత్వం, క్విజ్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని,



విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పి ప్రసాదరావు, ఎస్ఐ శ్రీరామమూర్తి, హైస్కూల హెచ్ఎం హరిత, వెంకయ్య, ముస్లిం మైనార్టీ ప్రిన్సిపాల్ సంగీత, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు ఇవ్వాలి

అశ్వారావుపేట రూరల్, జనవరి 25 (ప్రభాతవార్త:




అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీమ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక మియాజానీ భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల మంజూరి పేరుతో ఏర్పాటు చేసిన గ్రామ సభలు లోపభూయిష్టంగా ఉన్నాయన్నారు. అధికార పార్టీలకు చెందిన నాయకుల పేర్లను గ్రామసభల్లో చదవడంతో ప్రజల ఆగ్రహానికి అధికారులు గురికావల్సి వచ్చిందన్నారు. తప్పుల తడకగా ఉన్న సర్వేను రద్దుచేసి అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గన్నెన రామకృష్ణ, పఠాన్ జలాల్, రహ్మతుల్లా, నూకారపు విజయ్ కాంత్, జక్కం బలరాం, నూకారపు విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో




## రంగువారిగూడెం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



దమ్మపేట, జనవరి 25 (ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆకినేపల్లి పంచాయతీ రంగువారిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. గ్రామ కమిటి అధ్యక్షులుగా కొనకళ్ళ భద్రరావును ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా ఆళ్ళ పండు, గ్రామ కార్యదర్శిగా చిలక కృష్ణయ్య, గౌరవ అధ్యక్షులుగా ఆళ్ళ నాగేశ్వరరావు, పొద్దుటూరు విజయ్ కుమార్, గ్రామ కమిటి సహాయ కార్యదర్శిగా చెప్పుల జగదీష్‌తో పాటు కార్యవర్గ సభ్యులుగా దానవు శివ, కుశిని రాజబాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, పెనుబల్లి సురేష్, మాజీ ఉప సర్పంచ్ రేగళ్ళ భూషణం తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకున్న వర్షిత



దమ్మపేట, జనవరి 25 (ప్రభాతవార్త:

జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయిలో జరిగిన డ్రాయింగ్ పోటీల్లో మండలానికి చెందిన వర్షిత బహుమతి సాధించింది. మండల పరిధిలోని పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కె వర్షిత జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయిలో జరిగిన డ్రాయింగ్ పోటీల్లో పాల్గొంది. ఈ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదుగా బహుమతి అందుకుంది. పాఠశాలకు చెందిన విద్యార్థి జిల్లా స్థాయిలో బహుమతి సాధించడం పట్ల పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లాలో వైద్య సమస్యలు పరిష్కరించాలి



అశ్వారావుపేట రూరల్, జనవరి 25 (ప్రభాతవార్త:

జిల్లాలో వైద్య సమస్యలు పరిష్కరించి, వైద్య సేవలు మెరుగు పర్చాలని ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా కార్యదర్శి కెచ్చెల కల్పన డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐఎంఎల్ మాస్‌లైన్ కార్యాలయంలో పిఒడబ్ల్యూ, పివైఎల్ జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు వై సావిత్రి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్య సమస్యలపై గత కొంతకాలంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న వైద్యశాలలను సర్వే చేయడం జరిగిందన్నారు. దీంతో సమస్యలపై దశలవారీగా ఆందోళన చేయడం జరిగిందన్నారు. ఈక్రమంలో ఈనెల 31న జిల్లా ఆరోగ్య కేంద్రాల ముందు ధర్నా, ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వీటిని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# ఘనంగా సువర్చలా హనుమత్ కళ్యాణం




వైరా, జనవరి25,(ప్రభాతవార్త): వైరా శాస్త్రనగర్‌లోని శ్రీసత్యసాయి వేద పాఠశాల ఆవరణలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రెండో రోజు జయంతి ఉత్సవాల సందర్భంగా దేవతమూర్తుల కళ్యాణ మహోత్సవాలు సువర్చల శ్రీహనుమత్క కళ్యాణం సేవా భక్తులు ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా సత్యసాయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా దేవతమూర్తులకు కళ్యాణాలు జరిపించడం మంచి శుభప్రదమని, దీని ఫలితంగా భక్తులకు మంచి శుభ ఫలితాలు



అందుతాయని అన్నారు. సత్యసాయి సేవకులు సేవా దృక్పధాన్ని అలవరచుకొని పేదవారికి ఆర్థిక చేయూతనందించాలని కోరారు. వేద ఘనపాటి మాట్లాడుతూ మనం ఏదైనా గొప్ప పనిని తలపెట్టాలన్న తలపెట్టిన పని పూర్తి చేయాలన్న ఆ ఆంజనేయుడు ఆదర్శంగా నిలుస్తాడని హనుమంతుడు అంత గొప్పవాడు కావడం కారణం ఆయన బ్రహ్మచర్య దీక్ష అని కూడా చెబుతారని అన్నారు. మరి అలాంటి హనుమంతునితో పాటుగా సువర్చల దేవిని కూడా పూజిస్తారని అన్నారు. హనుమంతుడు గురువు సూర్యుడు అన్న విషయం అందరికి తెలుసని సూర్యునితో పాటు ఆకాశంలో తిరుగుతూ ఆయన దగ్గర వేదాలను నేర్చుకున్నాడని నాపై నవ్యకారులుగా పిలువబడే 9 వ్యాకరణాలు కూడా నేర్చుకోవాలనుకున్నాడని, ఇప్పుడంటే పాణిని వ్యాకరణం ఒకటే ప్రచారంలో ఉందని కాని ఒకప్పుడు ఇంద్రసాంద్రం కౌమారకం అంటూ తొమ్మిది రకాల వ్యాకరణాలు ఉండేవని అన్నారు. అయితే పెళ్లి అయిన వారికి మాత్రమే వీటన్నింటిని నేర్చుకునేందుకు అర్హత ఉంటుందని హనుమంతుడు ఏమో జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోవాలని పట్టుదలతో ఉన్నారని అన్నారు. అనంతరం సువర్చల హనుమత్ కళ్యాణం తిలకించిన భక్తులకు తలంబ్రాలను అందజేశారు. సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు దమ్మాలపాటి సుధాకర్‌రావు, విశిష్ట ప్రముఖులను సన్మానించారు. సన్మాన గ్రహీతల్లో ఐదో వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, కోఆప్షన్ సభ్యురాలు నూకల అన్నపూర్ణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతులను, చింతనిప్పు వెంకటయ్య, భద్రాద్రి బ్యాంకు చైర్మన్, విశిష్టమైన రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షులు పి.వెంకట్రావు, ప్రోగ్రాం కన్వీనర్ జంధ్యాల గౌరీనాథ శాస్త్రి, సమితి కన్వీనర్ సిహెచ్.శేష సత్యకుమార్, ఆర్‌జె.రత్నాకర్, కరెడ్ల సూర్యనారాయణ, భూక్యా వెంకన్న, శ్రీరామన అచ్యుత్, భాస్కర్‌రావు, బ్రహ్మశ్రీ శ్రీష్ట, చంద్రశేఖర్, సమ్మయకర్తలు సింధు, ప్రవర్ణ, రంగా వాసవి, మాదినేని నాగరాణి, యన్నం మాణిక్యమ్మ, రాయల అన్నపూర్ణ, రాయల రోజా తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో15వ జాతీయ ఓటర్ల దినోత్సవం




వైరా, జనవరి25,(ప్రభాతవార్త): స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ 1950 జనవరి 25న ఎన్నికల సంఘం ఏర్పాటు అయిందని, 2011 జనవరి 25 నుండి ప్రతి సంవత్సరం ఓటర్ల దినోత్సవం జరుపుకుంటున్నామని, బుల్లెట్ కంటే బ్యాలెట్ శక్తివంతమైందని, చెప్పిన అబ్రహాం లింకన్ చెప్పిన మాటలను గుర్తుచేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని దేశ రాష్ట్ర భవిష్యత్తు నిర్ణయించే ఆయుధం అని ఉన్నతమైన పాలకులను ఎన్నుకునేందుకు రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 326 మనకు ఓటు హక్కు కల్పించిందని, ఒక వ్యక్తి ఒక ఓటు, ఒక ఓటు ఒక విలువ అని రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా కుల, మత, జాతి వివక్ష లేకుండా 18 సంవత్సరాల నిండిన ప్రతిఒక్కరికి ఓటు హక్కు కల్పించి రాజకీయ సమానత్వాన్ని చాటుతుందని ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే ప్రతిఒక్కరూ కూడా ఓటు వేసేవిధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంయోగిత, ఎన్ఎస్ఎస్ పివో లింగారావు, ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, నాగలక్ష్మి, నరేంద్ర, చైతన్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం



ఖమ్మం రూరల్ జనవరి 25 (ప్రభాతవార్త) స్థానిక కోదాడ క్రాస్ రోడ్ దగ్గర గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ విద్యార్థుల చే శనివారం ర్యాలీ నిర్వహించడం జరిగింది. డిస్ట్రిక్ట్ రెవిన్యూ ఆఫీసర్ రూరల్ ఆఫీసర్ రాజేశ్వరి , తహసీల్దార్ ,రాంప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేయించు కోవాలి అన్నారు. ఓటు అనేది ప్రజాస్వామ్యం లో చాలా ప్రాముఖ్యత తను సంతరించు కుంది అన్నారు.ఓటు హక్కు అనేది పౌరులహక్కు మాత్రమే కాదని దేశ భవిష్యత్తు నిర్ణయిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ, ఎలక్షన్ సిబ్బంది. కళాశాల యాజమాన్యం, విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు .

# మణుగూరులో జిల్లా స్థాయి ఆక్షన్ క్రికెట్ టోర్నమెంట్

### - పున్నం లక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉమా(డాన్స్‌మాస్టర్)



మణుగూరు, (ప్రభాతవార్త, జనవరి 25 : ఈ నెల 30 నుంచి మణుగూరు మండలంలో జిల్లా స్థాయి ఆక్షన్ క్రికెట్ టోర్నమెంటు నిర్వహించనున్నట్లు కీర్తిశేషులు పున్నం లక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉమా(డాన్స్ మాస్టర్) తెలిపారు. శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు జిల్లా స్థాయి ఆక్షన్ టోర్నమెం టును నిర్వహించేదుకు అన్నిఏర్పాట్లు చేస్తు న్నామని,పెద్ద ఎత్తున జిల్లాలోని క్రికెట్ క్రీడా కారులు పాల్గొం టున్నారని అన్నారు. ఈ టోర్నమెంటులో 12టీమ్‌లకు మాత్రమే అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.2000లు, ప్లేయర్‌రిజిస్ట్రేషన్‌ఫీజు రూ.200 లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ టోర్న మెంట్‌లో విజేతలకు మొదటిబహుమతి రూ.30 వేలు, ట్రోఫీ, రెండవ బహుమతి రూ. 20వేలు, ట్రోఫీ అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9949100250, 7780528516 నెంబర్లలో సంప్రదించాలని ఆయన తెలిపారు.





**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## నాలుగు పథకాలకు 5,515 దరఖాస్తులు

### మోడల్ విలేజ్ గా కొత్త తండా పంచాయితీ ఎంపిక

కారేపల్లి జనవరి 25 (ప్రభాతవా ర్త) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి సింగరేణి మండలం మోడల్ విలేజీగా కొత్త తండా గ్రామపంచాయతీలో లాంచనంగా మధ్యాహ్నం ఒకటిన్నరకు 4 సంక్షేమ పథకాలను లాంఛనంగా ప్రారంభించబోతున్నట్లు ఎంపీడీవో సురేందర్ తెలిపారు ఈ కార్యక్రమానికి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ హాజరుకానున్నారు. .ఎంపిక చేసిన గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు 100 పూర్తి చేస్తామన్నారు. రేషన్ కార్డులు విషయంలో ఎలాంటి ఆందోళన అక్కర్లేదని చెప్పారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.. కాగా ఇటీవల సింగరేణి మండల వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ సభల్లో వివిధ పథకాలు కోసం 5515 మంది దరఖాస్తు చేసుకున్నారు. మూడు రోజులపాటు 41 గ్రామపంచాయతీల్లో నిర్వహించిన గ్రామ సభల యందు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 2127, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 1618, ఆత్మీయ భరోసా పథకం కు సంబంధించి 1458 మంది, రైతు భరోసా కోసం 312 మంది దరఖాస్తు చేసుకున్నారు. రైతు భరోసా కు సంబంధించిసాగులో ఉన్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం.. ఖరైతు భరోసాకి అందజేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే రైతు భరోసా నుఇళ్లు వెలిసిన, కాలనీలుగా మారిన అన్నిరకాల స్థలాలు.రాళ్లరప్పలు, గుట్టలతో నిండిన భూములు.స్థిరాస్తి లేఅవుట్లు, రోడ్లుగా మారినవి.పరిశ్రమలు, గోదాములకు, గనులకు వినియోగిస్తున్నవి.ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములకు వర్తించవు. అధికారులు పరిశీల నమండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీని శనివారం అధికారుల బృందం పరిశీలించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి ఆదివారం పైలెట్ పంచాయతీగా కొత్త తండాను ఎంపిక చేశారు. ఈ క్రమంలో మండల అధికారులు పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఇంటికి వెళ్లి అర్హులను పరిశీలించడంతోపాటు ప్రత్యేక సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గంగాధర్ ఎంపీడీవో సురేందర్ ఎమ్మార్వో సంపత్ కుమార్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ధ్యానాలతో రోగాలను నియంత్రించవచ్చు



కారేపల్లి జనవరి 25 (ప్రభాతవార్త) మండల కేంద్రమైన జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల యందు శనివారం ఉచిత ధ్యాన యోగ శిక్షణ కార్యక్రమం హార్ట్ ఫుల్ నెస్ శ్రీ రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని రాఘవులు ఉపాధ్యాయులు బాలిన వెంకటరెడ్డి రామచంద్ర మిషన్ జిల్లా కోఆర్డినేటర్ టి నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ ధ్యానాలతో అనేక జబ్బులను రాకుండా చేసుకోవచ్చని వచ్చిన జబ్బులను కూడా తగ్గించవచ్చని శాస్త్రీయంగా నిరూపితమైందని ఉద్బోధించారు సుమారు వందమంది ప్రజలు యోగ ధ్యానాలు అభ్యసించారు వరలక్ష్మి యోగా ఆవశ్యకతను వివరిస్తూ సులభమైన యోగాసనాలను నేర్పించారు అరుణ ధ్యానం శరీరంలోని అన్ని రుగ్మతలను పోగొట్టే దివ్య ఔషధమని ధ్యానాభ్యసన చేయించారు కార్యక్రమం మూడు రోజులపాటు జరుగుతుందని ఆదివారంతో ఇది ముగుస్తుందని ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో నరేందర్ ఎన్ కరుణాకర్ ఉషారాణి పాల్గొన్నారు




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయిస్ఫూర్తి విద్యార్థులు

*సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు ఈనెల 22, 23 తేదీ లలో కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల క్రీడా మైదానంలో ఉమ్మడి జిల్లాల స్థాయి డిస్ట్రిక్ట్ లెవెల్ ఇంటర్ పాలిటెక్నికల్ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ గేమ్స్ స్పోర్ట్స్ మీట్ లో సాయిస్ఫూర్తి పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థులు అనేక ఈవెంట్స్ లో విజయం కైవసం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మీట్ లో ఉమ్మడి జిల్లాకు చెందిన 08 కళాశాలలు పాల్గొన్న గా తమ కళాశాల విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని కళాశాల ఫీజికల్ డైరెక్టర్ శ్రీ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి తెలియజేసారు. బాలుర వాలీబాల్ పోటీల్లో వరుసగా 3సార్లు ప్రథమస్థానం సాధించి హాట్రిక్ కైవసం చేసుకున్నారు. అలాగే బాలికల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానం సాధించారు. బాలుర విభాగంలో: వాలీబాల్ ప్రథమ స్థానం టేబుల్ టెన్నిస్ డబుల్స్ ప్రథమ



స్థానం, చెస్ ద్వితీయ స్థానం, బ్యాడ్మింటన్ సింగిల్ అండ్ డబల్ రన్నర్స్. బాలికల విభాగంలో: వాలీబాల్ ప్రథమ స్థానం లాంగ్ జంప్ బాలికలు ప్రథమ స్థానం, బ్యాడ్మింటన్ సింగిల్ అండ్ డబల్ రన్నర్స్, 200 మీటర్స్ ద్వితీయ స్థానం, షాట్ పుట్ ద్వితీయ స్థానం, జావలిన్ త్రో ద్వితీయ స్థానం, డిస్కస్ త్రో తృతీయ స్థానం. ఇవే కాకుండా గతంలో కూడా అనేక విజయాలు కైవసం చేసుకున్నారని కళాశాల ఫీజికల్ డైరెక్టర్ శ్రీ దేశిరెడ్డి. రఘుపతి రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన వాలీబాల్ బాలురు, బాలికలు టేబుల్ టెన్నిస్ డబల్ బాలురు, లాంగ్ జంప్ బాలికలు ఫిబ్రవరి నెలలో 3,4 తేదీల్లో జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరుగు పోటీల్లో పాల్గొననున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి డాక్టర్:వూటుకూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ కేవలం సాయిస్ఫూర్తి పాలిటెక్నికల్ విభాగం విద్యార్థులు మాత్రమే ఎక్కువ విజయాలు సాధించి ఉమ్మడి జిల్లాకు పేరు ప్రతిష్టలు ఇనుమడింపజేశారని తెలుపుతూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో కూడా విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని మంచి విజయాలు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భముగా జరిగిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ శ్రీ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు క్రీడలతో పాటు దేశభక్తిని కూడా పెంపొందించుకోవాలని కోరారు. తమ కళాశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. పాలిటెక్నికల్ కళాశాల డిప్లొమా డీన్ తొమ్మండ్రు. రాంబాబు డిపార్టుమెంటు హెచ్ఓడీస్ లు విద్యార్థులను అభినందించిన వారిలో ఉన్నారు.

# 31న ఇల్లందులో జరుగు మహాసభను జయప్రదం చేయండి

*సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త*

ఈనెల 31వ తేదీన ఇల్లందు పట్నంలో జరుగు ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర రెండోవ మహాసభను సింగరేణి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా నాయకులు పి ఎస్ సి డబ్ల్యు యు రాష్ట్ర నాయకులు అమరపుడి శరత్ శనివారం పిలుపునిచ్చారు. సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల కోసం వారి సౌకర్యాల కోసం గత 25 సంవత్సరాలుగా కార్మిక సమస్యల పైన ఆందోళన నిర్వహించిందని, చాలీచాలని వేతనాలు చట్టబద్ధ సౌకర్యాలు లేక ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థలు కాంట్రాక్ట్ కార్మికులకు బతుకులు కొట్టుమిట్టాడుతూనే ఉన్న పరిస్థితి ఉన్నదని గత ప్రభుత్వ కాలంలో ఒక్క ప్రయాస




వేతన కాంట్రాక్ట్ కార్మికులకు పెంచలేదని గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచుతామని అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తవుతున్న అయినప్పటికీ వేతనాలు పెంచలేదని వారు అన్నారు. సింగరేణి లాభాలలో వాటా 5000 రూపాయలు కాంట్రాక్ట్ కార్మికులైన సోలార్ తదితర డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కార్మికులకు ఇంతవరకు ఇవ్వలేదని, సోలార్ పవర్ ప్లాంట్ లో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు ఇస్తున్న జీవోను అమలు చేయడం లేదని, సింగరేణిలో 30 సంవత్సరాలకు పైగా సింగరేణి వే బ్రిడ్జి వద్ద పనిచేస్తున్న బొగ్గు లారీ లోడింగ్, అన్లోడింగ్, కోల్ ట్రాన్స్పోర్ట్, నర్సరీ,సూలాబ్ లాంటి ఎన్నో విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాలు వర్తింపటం లేదని వారు అన్నారు. ఈ క్రమంలోనే గతాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు పోరాట కర్తవ్యం రూపొందించుకునే లక్ష్యంతో జనవరి 31న ఇల్లందులో జరుగు రాష్ట్ర రెండోవ మహాసభ కు కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, నాగరాజు, దిలీప్,చందు వెంకటేష్, రవి సురేష్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళం



*సత్తుపల్లి జనవరి 25 ప్రభాత వార్త*

సత్తుపల్లి పట్టణము ద్వారకాపురి 7వ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి పలువురు దాతలు ముందుకు వచ్చి ఆలయ కమిటీకి విరాళాలు అందిస్తున్నారు. వచ్చే నెలలో ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవము ఉన్నందున ఆలయ నిర్మా లాను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త వనమా వాసుదేవరావు సతీమణి( లేటు ) ఉమాదేవి కుమారులు శ్రీ రామ సాయి భార్య లక్ష్మీ తేజస్విని శ్రీ లక్ష్మసాయి భార్య ప్రత్యూష రూ10,116 లు ఆలయ కమిటీకి విరాళం అందజేశారు. పట్టణానికి చెందిన కౌన్సిలర్ వీరపునేని రాధికా బాబి తల్లిదండ్రులు కృష్ణమూర్తి దమయంతి చిన్నారులు కృష్ణ చైతన్య క్రాంతిప్రియ ఆలయ నిర్మాణానికి రూ 10,116 లు ఆలయ కమిటీకి విరాళంగా అందించారు. అలాగే బలుసు సాంబశివరావు భార్య లక్ష్మి ప్రసూనాంబ కుమారుడుఅన్వేష్ భార్య లావణ్య చిరంజీవి అధర్వ తుమ్మూరు వీధి మోరంపూడి రెసిడెన్షియల్ కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి తమ వంతు ఆర్థికసహాయంగా ఇవ్వటానికి ముందుకు వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇవ్వటానికి ముందుకు వచ్చిన పై దాతలకు ఆలయ కమిటీ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జున్ శర్మ ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ ట్రస్ట్ చైర్మన్ వందనపు సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటేశ్వరావు వ్యవస్థాపక అధ్యక్షులు రాగాల చంద్రారెడ్డి చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ దాతలను వెంకటేశ్వర స్వామి చల్లగా చూడాలని వారికి స్వామి వారి శా శేషవాస్త్రాలతో కమిటీ వారు ఘనంగా సత్కరించడం జరిగింది.

## క్యాలెండర్ ని ఆవిష్కరించిన పిఓ

*సత్తుపల్లి జనవరి 25 ప్రభాతవార్త*



2025 సంవత్సరం సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కాలమానిని జె వి ఆర్ ఓసీపీ నందు ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, ప్రాజెక్టు ఇంజనీర్ శ్రీనివాసరావు, సీనియర్ పిఒ కె దేవదాస్, సర్వే అధికారి నరేష్ లో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధారా భీమయ్య, పిట్ కార్యదర్శి భాస్కర్ లాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ రమేష్, మోతిలాల్, వీరభద్రు, సురేష్, వినయ్, మంగీలాల్, బాలు, రమేష్ మరియు కృష్ణ పాల్గొన్నారు.

## బాల భారతిలో జాతీయ ఓటర్ దినోత్సవం



*తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త*

స్థానిక బాల భారతి విద్యాలయంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా శనివారం మాక్ అసెంబ్లీ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కెఎస్ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు, ఇంఛార్జి యాచమనేని శశాంక్, సోషల్ టీచర్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోసూరి వీరయ్యకు నివాళులు



*తల్లాడ, జనవరి 25, ప్రభాతవార్త*

బాలపేట గ్రామంలో శనివారం జరిగిన ఆ గ్రామ మాజీ సర్పంచ్ కోసూరి నరసింహారావు తండ్రి వీరయ్య దశదిన కార్యక్రమంలో మాజీ ఎంపిపి, బీఆర్ఎస్ మండల నాయకులు దొడ్డా శ్రీనివాసరావు ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దుగ్గిదేవర వెంకటలాల్, దిరిశాల దాసూరావు, ఓబుల సీతారామిరెడ్డి, పైడిపల్లి రవి, కేతినేని చలపతి, బద్దం కోటిరెడ్డి, గోవిందు శ్రీనివాసరావు, జివిఆర్, ముత్తారెడ్డి, వాడవల్లి నాగేశ్వరరావు, ఆంజనేయులు, తోట శ్రీనివాసరావు, చిట్టెం వీరయ్య పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా

*కల్లూరు, జనవరి 25, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణం, పుల్లయ్య బంజర్ రోడ్ లో శనివారం జరిగిన కల్లూరు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ ఇబ్రహీం కుమార్తె ఇశ్రత్ వివాహావేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, కల్లూరు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పుట్టిన రోజు వేడుకలో...

కల్లూరు మండలం పెద్దకోరుకొండి గ్రామంలో



శనివారం జరిగిన పెద్దలు జాష్టి చిన్న నరసింహ మనుమడు చి॥ గగన్ విహాన్స్ పుట్టిన రోజు వేడుకలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, సత్యంబాబు, కెవిఆర్, మచ్చా వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, యూత్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, శివా నాయక్, పంతులు, మట్టా రామకృష్ణ, కల్లూరు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,

## సీసీ రోడ్ల నిర్మాణం వెంటనే పూర్తిచేయాలి

**కూసుమంచి, జనవరి 25 (ప్రభాతవార్త) :**



కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో చేపట్టిన అంతర్గత సీసీ రహదారఉుల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవా లని బీజేపీ జిల్లా నాయకుడు గుండా ఉపేందర్‌రెడ్డి కోరారు. శనివారం తహసీల్దార్ కరుణశ్రీ కి మండల నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రహదారులు నిర్మించిన దగ్గర కాంట్రాక్టర్ రోడ్డుకు ఇరువైపుల కనీసం రెండు అడుగులు సైడ్ బర్మ్ (మట్టితో చదును చేసి రోడ్డుకు సమాంతరంగా) ఏర్పాటు చేయాలని, ఎక్కడా మండలంలో అది కంటికికూడా కనిపించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సైడ్ బర్మ్ ఏర్పాటు చేయని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుని వెంటనే ఏర్పాటు చేసేవిధంగా చూడాలని కోరారు. రోడ్డు నిర్మాణాలు ప్రారంభించని గ్రామాలలో వెంటనే పనులు మొదలుపెట్టాలని కోరారు. అందుకు స్పందించిన తహసీల్దార్ కరుణశ్రీ సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు ఇస్తామని ఆమె తెలిపినట్లు ఆయన తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్లల వేణు, గుండా విజయ్‌పాల్‌రెడ్డి, దామల్ల కోటి తదితరులు పాల్గొన్నారు.

## నేటి రౌండ్‌టేబుల్ సమావేశం

**కూసుమంచి, జనవరి 25 (ప్రభాతవార్త) :**

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు చేయాలని కోరుతూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాద్ వేదికగా మరో బహిరంగ సభకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో అందుకు సమాజంలోని అన్ని రాజకీయ వర్గాల మద్దతు కూడగట్టేందుకు, అఖిలపక్ష నాయకుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు మండలకేంద్రంలో నేడు రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కొమ్ము ప్రసాద్ తెలిపారు. శనివారం కూసుమంచిలో ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయం వర్గీకరణపై ఎలా ఉందో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా జరుగుతున్న న్యాయబద్ధమైన పోరాటానికి సమాజం మద్దతు కూడగట్టేందుకు మందా కృష్ణమాదిగ ఇప్పటికే దేశ, రాష్ట్ర వ్యాప్తంగా సబ్బండ వర్గాల మద్దతు కూడగట్టారని, ఇప్పటికే భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాల పరిధిలో పరిష్కరించుకునే సమస్య అని తీర్పు వెలువరించిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం వెంటనే ఆ దిశగా చర్యలు తీసుకుని వెంటనే అమలు చేయాలని అప్పుడే రాజ్యాంగ ఫలాలు అట్టడుగు వర్గాలకు అందుతాయని తెలిపారు. అందులో భాగంగానే కూసుమంచి మండలంలోని అఖిలపక్ష నాయకులతో రౌండ్‌టేబుల్ సమావేవం మండలకేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌నందు ఏర్పాటు చేయడం జరిగిందని నాయకులంతా సకాలంలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**కూసుమంచి, జనవరి 25 (ప్రభాతవార్త) :**

పేదలకు ఆపద కాలంలో అండగా సీఎంఆర్ఎఫ్ నిలుస్తుందని మంత్రి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి అన్నారు. రెవెన్యూ శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారస్ మేరకు మంజూరైన చెక్కులను ఆయన కూసుమంచి క్యాంపు కార్యాలయంలో శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. లింగారంతండా, గన్యాతండా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు వడ్త్యా నీల, గుగులోత్ రోజాలకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్న కుటుంబాలకు ఆపద కాలంలో సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన సాయం కొంత ఆర్థిక ఇబ్బందులు అధిగమించేలా సాయపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాల సభ్యులు మంత్రికి కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ వేణు, లచ్చు, మాత్రు, రామ్మూర్తి, నాగేశ్వరరావు, కిషన్, రవి, హనుమా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం నేలకొండపల్లి లోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు లబ్దిదారులకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ,సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రేస్ నాయకులు బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, ఆరెకట్ల గురవయ్య, రాయపూడి నారాయణరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల అంజని, గూడవల్లి రామబ్రహ్మం, గుడిబోయిన వెంకటేశ్వర్లు, మక్తల రామకృష్ణ, ముంద్ర నాగప్రసాద్, రాయల రాజేందర్, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, బోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్దంభం




**నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**

ప్రజాస్వామ్యానికి ఓటు హక్కు మూలస్దంభం వంటిదని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు. శనిఏశనివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు రాజనీతిశాస్త్రం, ఎన్ఎస్ఎస్, ఐక్యూఎసి సంయుక్త ఆధ్వర్యంలో 15వ జాతీయ ఓటర్‌ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ 1950లో భారత ఎన్నికల సంఘం స్దాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలను నిర్వహిస్తోందని చెప్పారు. ఎన్నికలలో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు, ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి జాతీయ ఓటర్‌ల దినోత్సవం వేడుకలను నిర్వహిస్తోన్నారని చెప్పారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె చెప్పారు. జాతీయ ఓటర్‌ల దినోత్సవను పురస్కరించుకుని కళాశాలలో ‘భారత ప్రజాస్వామ్యంలో ఓటు ప్రాధాన్యత’ అనే అంశం పై విద్యార్ధులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్‌పాల్ వెంకటేశ్వరరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.శ్రీనివాసరావు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ రమేష్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధులు పాల్గొన్నారు.

## జానపద కళాబృందం పల్లె సుద్దులు

**కామేపల్లి, జనవరి 20 ప్రభాతవార్త:**



తాళ్లగూడెం గ్రామంలో ఆరోగ్య అంశాలపై పోలూరి రాము జానపద కళాబృందం శనివారం పల్లె సుద్దులు,వీధి నాటికలద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఆరోగ్య అంశాలపై ప్రతి ఒక్కరు అవగాహన అలవర్చుకోవాలని పిలుపు నిచ్చారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోగ్య అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.గర్భిణీ స్త్రీలు తీసుకోవాలల్సిన జాగ్రత్తలు,మాతృశిశు మరణాల గురించి, పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు.అదే విధంగా టీబీ, లెప్రసీ,క్యాన్సర్ వ్యాధులు, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, మత్తు పదార్దాలపై అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో ఎఎన్ఎంలు రేణుకరాణి,చిన్ని, ఆశా వర్కర్లు, కళాజాత బృందం, కళాకారులు పోలూరి రాము,కొచ్చర్ల గురవయ్య, కుక్కల శ్రీకాంత్, ఊట్కూరి రాంబాబు, కాలంగి లలిత తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సిహెచ్‌సిని సందర్శించిన పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ బృందం



**నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ చెన్నైకు చెందిన బృందం శనివారం నేలకొండపల్లి లోని సామాజిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా సందర్శించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం నందు రోగులకు అందించబడుతున్న వివిద సేవల వివరాలను, సంభందిత రికార్డులను వారు పరిశీలించారు. ఇక్కడి సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న సేవల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేసారు. అలాగే, బోదులబండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను, ముజ్జుగూడెం గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను వారు సందర్శించి పరిశీలించారు. వివిద ఆరోగ్య సేవలు, వాటి నిర్వహణ ఆన్‌లైన్ పోర్టల్ ఎంట్రి ఏవిధంగా చేస్తున్నారో వారు పరిశీలించారు. ఈ బృందం ఐదు రోజుల పాటు జిల్లా లోని వివిద సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్‌సెంటర్‌లను సందర్శించి పరిశీలించి వారి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందచేయనున్నట్లు తెల్సింది. ఈ బృందంలో చెన్నై రీసెర్చ్ ఆఫీసర్‌లు మురుగేషన్, చందన్‌కుమార్, జిల్లా ఎన్‌హెచ్ఎం నోడల్ అధికారి దుర్గ, జిల్లా కమ్యూనిటి మొబలైజర్ రఘురాం, సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మంగళ, డాక్టర్ కే.రాజేష్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నాగమణి, డాక్టర్ అర్జున్, డాక్టర్ రాగసుధ, సీనియర్ నర్సింగ్ అధికారులు, నర్సింగ్ అదజకారులు, హెచ్ఇవోలు బి.వీరన్న, చంద్రశేఖర్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, బోదులబండ పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ గీత, డాక్టర్ బాషా, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్‌ల దినోత్సవం ర్యాలీ

**నేలకొండపల్లి, జనవరి 25 ప్రభాతవార్త:**



15వ జాతీయ ఓటర్‌ల దినోత్సవంను పురస్కరించుకుని రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో శనివారం వివిద ప్రభుత్వ శాఖల అధికారులు, పలు ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యార్ధులు, ఉపాధ్యాయులు గ్రామ వీధులలో నినాధాలు చేస్తూ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. 18ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరు ఓటు కోసం పేరు నమోదు చేసుకోవాలి, ఓటు కల్గి ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి, ఓటును అమ్ముకోవద్దు, ఓటు విషయంలో నైతిక విలువలు కలిగి ఉండాలని అంటూ వారు నినాధాలు చేసారు. అనంతరం స్దానిక పిఎస్సార్ సెంటర్ నందు వారు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంపిడివో యం,యర్రయ్య, ఎంపివో సిహెచ్ శివ, ఆర్ఐలు అల్లం రవికుమార్ , ఆలస్యం మధుసూదనరావు, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.శ్రీనివాసరావు, వివిద ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్ధులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

- జిల్లాకేంద్రంలో భారీ ర్యాలీ
- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, జనవరి 25 - ప్రభాతవార్త: 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్లో మానవహారం ఏర్పరచి జాతీయ ఓటర్ల దినోత్సవం గురించి తెలియజేయడం జరిగింది. కొత్తగూడెం క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... మన జిల్లాలో ఉన్న పౌరులు అందరూ నిష్పక్షపాతంగా ప్రశాంతంగా ఎన్నికలలో ఓటు వేయాలని అన్నారు. మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులందరూ తప్పనిసరిగా ఓటు నమోదు




చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వక్తృత్వ ,వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీస్ అవార్డును కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, డీఎల్ఎంటీ శ్రీ. సాయి కృష్ణ కు అందజేయడం జరిగింది. నూతన ఓటర్లకు ఎపిక్ కార్డులను అందజేయడం జరిగింది. ట్రాన్స్ జెండర్ ఓటర్లకు సన్మానం చేయడం జరిగింది. సీనియర్ సిటిజన్ ని కూడా సన్మానించడం జరిగింది .దివ్యాంగ ఓటర్లను కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు సీనియర్ సిటిజన్స్ నూతన ఓటర్లు సుమారు 2000 మంది పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ విద్య చందన, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మీ, ఆర్డీవో మధు, డి.ఎస్.పి రెహమాన్, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ శేషాంజన్‌స్వామి, ఎలక్షన్ సెల్ తాసిల్దార్ ధారా ప్రసాద్, కొత్తగూడెం తాసిల్దార్ పుల్లయ్య, లక్ష్మీదేవిపల్లి పల్లి తాసిల్దార్ ప్రసాద్, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, చుంచుపల్లి తాసిల్దార్ కృష్ణ, పాల్వంచ తాసిల్దార్ వివేక్, రంగాప్రసాద్, అంజాద్ భాష , డీఎల్ఎంటీ సాయి కృష్ణ, విద్యార్థులు సెయింట్ మేరీస్, సింగరేణి గర్ల్స్, వివేకవర్ధని మొదలగు విద్యాసంస్థల వారు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య ఉడాస్ క్రీడల ముగింపు ఉత్సవాలు

క్రీడలతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు.
ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిని, అర్జున అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి.
విద్యతోపాటు క్రీడా స్ఫూర్తి అవసరం
తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్

ఖమ్మం విద్యా విభాగం జనవరి 25 ప్రభాత వార్త: శ్రీ చైతన్య వార్షిక ముగింపు క్రీడా ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్థానిక పుట్టకోట రోడ్డుని శ్రీ చైతన్య గ్లోబల్ విస్టా స్కూల్ లో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి హాజరయ్యారు. ఈ ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ.. ఉత్సాహ వాతావరణంలో విద్యార్థులు ఉపాధ్యాయులు క్రీడల్లో పాల్గొని మానసిక ఆనందాన్ని పొందడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులతో తన



అనుభవాల్ని పంచు కోవడంతో పాటు, ఈ స్థాయికి రావడానికి దోహదబద్ధ అంశాలు సవివరంగా వివరించి వారిని ప్రభావితం చేశారు. ఇలాంటి వాతావరణం లో విద్యాభ్యాసం జరగటం పిల్లలు చేసుకున్న అదృష్టమని, ఇట్లాంటి కోర్టులు, సదుపాయాలు నిజంగా ఆనంద దాయకం అని, పాఠశాలల యాజమాన్యానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. శారీరకంగా దృఢంగా ఉంటే మానసికంగా కూడా సంసిద్ధులుగా తయారవుతారని ఆమె తెలియజేశారు. ఈ క్రీడా కార్యక్రమంలో సీనియర్ జూనియర్ విభాగాలలో బాలురు బాలికలకు విరివిడిగా టెన్నిస్, బాస్కెట్బాల్, వాలీబాల్, క్యారమ్స్, చెస్ మరియు అతెల్టిక్స్ పోటీలు నిర్వహించారు.తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము వివిధ విభాగాలలో క్రీడలను నిర్వహిస్తూ, విద్యార్థులతో విద్యతో పాటు క్రీడాస్ఫూర్తిని పెంపొందించడందించడం మా విద్యాసంస్థల యొక్క ప్రధాన ఉద్దేశం అని పేర్కొన్నారు. డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు సర్వతో అభివృద్ధిని పొందుతారని వివరించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి




కరుణ సైదుబాబు, ఏ.జీ.ఎం లు చేతన్ మాధుర్, జయప్రకాష్, ప్రిన్సిపల్స్, మరియు పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

ఖమ్మం, జనవరి 25, ప్రభాత వార్త : ఎన్నికలలో ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్




ద్వారా ప్రదర్శించారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మనమంతా ప్రతిసారి ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి అర్చన

భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో శనివారం మూలమూర్తులకు స్వర్ణ తులసి పూజలు నిర్వహించారు. రామయ్యకు సుప్రభాత సేవ ఆరాధన సేవా కాలము ఆరగింపు నిత్య,బలిహరణ నిత్య హోమం నిత్య పూజలు చేశారు. అనంతరం బేడ మంటపంలో లక్ష్మీ సమేత సీతారామచంద్ర స్వామి వారి నిత్య కల్యాణ వేదిక పై స్వామివారి నిత్య కళ్యాణాన్ని కనులు పండుగ గా నిర్వహించారు. స్వామివారి శేష వస్త్రాలను మరియు కళ్యాణ లడ్డుని ప్రసాదం గా అందజేశారు.

## నేడు ఖమ్మం రానున్న డిప్యూటీ చీఫ్ మినిస్టర్

కొనిజర్ల మండలంలో ప్రజా పాలన సభలో పాల్గొని

నాలుగు స్కీములు లబ్ధిదారులతో ముచ్చటిస్తారు

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి



రాష్ట్ర డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాలకు ఆయన ఖమ్మం చేరుకొని రెండు 30 గంటలకు కొనిజర్ల మండలంలో ప్రజా పాలన సభను ఆయన ప్రారంభిస్తారు . పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి . డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఉదయం ఎనిమిది గంటలకే హైదరాబాదులోని ప్రజా భవన్ లో జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించి అక్కడి నుండి హైదరాబాదులోని పెరేడ్ గ్రౌండ్ కు బయలుదేరి వెళతారు. అక్కడ గణతంత్ర దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొని అక్కడి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం ఒకటి 30 గంటలకు ఖమ్మం చేరుకుంటారు అధికారులు అనధికారులతో ఆయన కలుస్తారు. మధ్యాహ్నం రెండు 30 గంటల నుండి నాలుగు ముప్పై గంటల వరకు కొనిజర్ల మండలంలో పర్యటిస్తారు. కొనిజర్ల మండలంలో జరిగే ప్రజా పాలన సభను ఆయన ప్రారంభిస్తారు . ఆయన నాలుగు స్కీములకు ఎంపికై లబ్ది పొందుతున్న కొంతమంది లబ్ధిదారులతో ఆయన ముచ్చటిస్తారు. అనంతరం ఆయన తిరిగి హైదరాబాదు వెళ్తారు.

## అలరించిన ఆట పాటలు

ఖమ్మం కల్చరల్ జనవరి 25 ప్రభాతవార్త: మెగాస్టార్ చిరంజీవి నటించిన చిత్రాల్లోని హుషారైన పాటలతో గాయకులు అలరించారు. శనివారం ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో మొగిలి ఎంటర్ టైన్మెంట్స్ ఆధ్వర్యంలో ఆట కావాలా పాట కావాలా సాంస్కృతిక వేడుక జరిగింది. కరిగిపోయాను నీ వంశధారలా,గీతాన్ని ఎస్వీ రమణ,వంజా మాలతి పాడగా ఘుం ఘుమాయించు కొంచెం అనే గీతాన్ని నాగ స్వర్ణశ్రీ,రామారావు కావేరి అద్భుతంగా ఆలపించి ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. గువ్వా గోరింకతో గీతాన్ని ఎస్వీ రమణ,సంధ్య హుషారుగా ఆలపించి శ్రోతల్లో హుషారు నింపారు. స్టేట్ రౌడి చిత్రంలోని చుక్కల పల్లకిలో పాటను మాలతి,రామారావు చక్కగా పాడి వీనులవిందుచేశారు.కోలో కోలమ్మ గల్ల గీతాన్ని రమణ,స్వర్ణ మధురంగా పాడి రంజింపజేశారు. గాయకులు ఐదుగురు పోటాపోటీగా పాడి పాటలకు పూర్తి న్యాయం చేకూర్చారు. పాటల స్వభావాలు, లక్షణాలు చెదిరిపోకుండా అద్భుత ప్రతిభను గాయకులు ప్రదర్శించారు. హాజరైన ప్రేక్షకులనుంచి ప్రతి పాటకు విశేష స్పందన లభించింది.



## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

*బూర్గంపహాడ్, జనవరి 25, ప్రభాతవార్త:*




18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్ ఐ నరసింహారావు అన్నారు శనివారం సోంపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించేందుకు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఓటు హక్కు కొరకు మండల రెవెన్యూ కార్యాలయం, బిఎల్ఓ లకు దరఖాస్తులను అందించాలని తెలిపారు. అంతేకాకుండా మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రకటించి ప్రశంస పత్రాలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందు, ఉపాధ్యాయులు శారద, లక్ష్మి, దేవి గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంగనవాడి టీచర్ గోపోజి దేవామణి గ్రామ పెద్దలు బొరెం సంపత్ కుమార్, పెంకె నాగేంద్రబాబు, నస్కూరి క్రాంతి కుమార్, పండగ రాములు, పండగ ఉదయ్ కిరణ్ పెంకే దారుగా, ఆశా వర్కర్ పండగ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం

### యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్

*అశ్వాపురంటౌన్, ప్రభాతవార్త, జనవరి 25.*

మండలంలోని ఒరుగంటి వీరయ్య భవన్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశంలో యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ మాట్లాడుతూ నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి 7 లక్షల మంది దరఖాస్తులు చేసుకుంటే ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు 15వేల ఇండ్లు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. అశ్వాపురం మండలం ఎరుకలగూడెంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తికాకుండా ఉంటే గ్రామస్థులు వారి సొంత డబ్బులతోనే ఆ ఇండ్ల మరమ్మత్తులు పనులు చేసుకొని అందులో ఉంటున్నారని తెలియజేశారు. అసలు మీ హయాంలో పినపాక నియోజకవర్గంకి ఎన్ని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారు తెలపగలరా అని మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావుని యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ ప్రశ్నించారు. అసలు ఇండ్ల గురించే మాట్లాడే హక్కు మాజీ ఎమ్మెల్యేకి, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదని, అశ్వాపురం మండలం అశ్వాపురం మేజర్ పంచాయతీలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని శాంక్షన్ చేయించారని మండల నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని, నాడు అసెంబ్లీ సాక్షిగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ కుటుంబ సమగ్ర సర్వే నిర్వహించి 8,70,000 డబల్ బెడ్ రూమ్ ఇల్లు కడితేనే రాష్ట్రంలో ఒక లెవెల్ కి వస్తుందని ప్రస్తుతం 2 లక్షల అరవై వేలు ఇండ్లు కాదు అంతకంటే ఎక్కువే కడతాం అని ప్రతి నియోజకవర్గానికి 1400 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు శాంక్షన్ అయ్యాయని మొదటి విడతలో నియోజకవర్గానికి 400 డబల్ బెడ్ రూములు, రెండవ విడతలో నియోజకవర్గానికి 1000 చొప్పున, హైదరాబాద్ కి లక్ష డబల్ బెడ్ రూమ్ లు కేటాయించామని తెలియజేశారు. ఒక్కొక్క డబుల్ బెడ్ రూమ్ ఇంటికి 5 లక్షల 4000 గ్రామానికి, పట్టణ ప్రాంతాలకు 5 లక్షల 30 వేలు ఇస్తామని చెప్పారు. అల్లుడు వస్తే ఏడ పడుకోవాలి, మేకలని ఏడ కట్టాలి అని మాట్లాడిన మాటలు ఒకసారి బిఆర్ఎస్ నాయకులు గుర్తు చేసుకోవాలని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో నిజమైన అర్హులను గుర్తించి పథకాలు అందిస్తుంటే ఓర్వలేక మాట్లాడే మాటలు సభవు కాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు దారవత్ హర్ష, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షుడు ఎస్కే మోసిన్, యువజన నాయకులు కోలా శశికాంత్, దారావత్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# నిజాయితీ గల నాయకత్వాన్ని గెలిపిద్దాం

### మన బతుకులు మార్చుకుందాం

### బిఎంఎస్ అధ్యక్ష, అధ్యక్షులు బిజ్జం అశోక్ రెడ్డి, వై వెంకటేశ్వరరావు

*బూర్గంపహాడ్ ,జనవరి 25, ప్రభాతవార్త:*




నిజాయితీగల నాయకత్వాన్ని గెలిపిద్దామని, మన బతుకులు మార్చుకుందామని భద్రాచలం పేపర్ బోర్డ్స్ మజూర్ సంఘం అధ్యక్షులు బిజ్జం అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై వెంకటేశ్వరరావులు అన్నారు. సారపాక బటిసి గేట్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మన మిల్లు స్థాపించి 45 సంవత్సరాలు గడిచి, 13వ వేతన ఒప్పందాలు పూర్తి చేసుకున్న తరువాత కూడా ఇంకా కార్మికులు సమస్యలు అనుభవిస్తున్నారంటే ఇంత కన్నా దౌర్భాగ్యం మరొకటి ఉండదేమో అని వాపోయారు. యాజమాన్యం వారి గ్రేడులు పెరుగుతూ వారికి అన్ని సౌకర్యాలు వస్తున్నాయని వివరించారు. కాంట్రాక్టర్లు కోట్లు సంపాదిస్తున్నారని, యూనియన్ లీడర్లు కోట్లు సంపాదిస్తూ కాంట్రాక్టులు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. కానీ కార్మికులలో లక్షాదికారులు అవ్వడం పక్కన పెడితే, కనీసం సరైన ఇల్లు, పిల్లలకు మంచి చదువులు, ఉన్నతంగా జీవించే పరిస్థితులు, బ్యాంకు లోన్లు పెట్టి అప్పులు చేసుకుంటూ జీవిస్తున్న ఒక సామాన్య సగటు కార్మికునికిగా ఉన్నాయా అని ప్రశ్నించారు. ప్రస్తుతం మిల్లులో ఎన్నికల సమయం కావున పరిస్థితులన్నింటినీ కార్మికులు గమనిస్తూనే ఉన్నారని అన్నారు. గత 20 నుండి 25 సంవత్సరాలలో కార్మికులను మోసపూరిత హామీలతో మభ్యపెట్టుకుంటూ, వాళ్ళ పబ్బం గడుపుకొని, కార్మికులకు న్యాయంగా వేతన ఒప్పందాలతో రావలసిన అన్ని సౌకర్యాలను యాజమాన్యం వారికే తాకట్టు పెట్టి తద్వారా రిటైర్మెంట్ అయ్యే సమయానికి గౌడౌన్లు, చెక్కల ఫ్యాక్టరీలు, అట్టల ఫ్యాక్టరీలు పెట్టుకొని, వాటిని కాపాడుకోవడానికి వారి వారసులైన వారినే యూనియన్ నాయకులుగా రంగంలోకి దించి ఇంకొక 20 సంవత్సరాలు కార్మికులను అణగదొక్కే ధోరణిని ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. కంపెనీలో 35 నుండి 40 సంవత్సరాలుగా సర్వీసు చేసి రిటైరైన కార్మికుడు తీసుకుంటున్న పెన్షన్ 3,500లు అయితే, రిటైర్ అయిన కార్మిక నాయకుడికి నెలకు వచ్చేది ఎంతో తెలుస్తా లక్షల రూపాయలు అని, మరి దానిని బట్టి ఇన్నాళ్ళు వీళ్ళు కార్మికుల కోసం ఎంతో కష్టపడ్డారంటే నమ్ముదామా అని ప్రశ్నించారు. రిటైర్ అయిన వారే నాయకులుగా చలామణి అవుతున్నారని విమర్శించారు. బిఎంఎస్ యూనియన్గా మేము ప్రశ్నించాం..ప్రశిస్తునే ఉంటామని అన్నారు. ఎందుకంటే కార్మికుడు నా వాడు, కార్మిక కుటుంబాన్ని ఇది నా కుటుంబం అనుకునే ఒకే యూనియన్ బిఎంఎస్ మాత్రమే అని గుర్తించాలని అన్నారు. ఈనెల 31న జరగనున్న గుర్తింపు సంఘం యూనియన్ ఎన్నికలలో వేసే ఓటు ద్వారా మీరే చెప్పండని కోరారు. పూర్తి స్థాయిలో డబ్బే ఆధారంగా ఓట్లు కొనుగోలు చేసే యూనియన్ల భరతం పడదాం అంటూ పిలుపునిచ్చారు. దీపం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ గండ్ల, ప్రధాన కార్యదర్శి తూర్పు రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పినపాక భాను కిషోర్, ట్రెజరర్ పోలినిడి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అక్కెర శ్యామ్ కుమార్, జి నరేష్ కుమార్, పబ్లిసిటి సెక్రటరీ టి వసంతరావు, బిజ్జం సుబ్బారెడ్డి, ఆఫీస్ సెక్రటరీ పి దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీ రాయపూడి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి గెలుపు ముగ్గురు మంత్రుల కానుక

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

### మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య.

*బూర్గంపహాడ్, జనవరి25, ప్రభాతవార్త:*

ప్రముఖ పరిశ్రమ పేపర్ కర్మాగారంలో ఈనెల 31న జరుగుతున్నటువంటి ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల యూనియన్ గెలుపు తథ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని సారపాక పట్టణంలో ఐ ఎన్ టి యు సి ఎన్నికల కార్యాలయం ప్రారంభానికి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయనతోపాటు రాష్ట్ర అటవీ శాఖల చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పోదెం వీరయ్య తో కలిసి ఐఎన్టియుసి కార్మికుల సభలో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్నటువంటి కేటీపీఎస్, పేపర్ కర్మాగారం, సింగరేణి, భారజల కేంద్రం, బి టి పి ఎస్ పలు పరిశ్రమలో పని చేస్తున్నటువంటి కార్మికులకు వైద్యం కోసం ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు త్వరలో పునాదులు వేసి నిర్మాణం పూర్తి చేసి వైద్య సేవలకు అందుబాటులో తెచ్చేందుకు జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని త్వరలో ఆ కార్యచరణ రూపు దాల్చుతుందని అన్నారు. గత సంవత్సరం నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో, పార్లమెంట్ ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికలలో, కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేయటమే కాకుండా ఇటీవల జరిగిన సింగరేణి ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీకి అనుసంధానంగా ఉన్న ఐ ఎన్ టి యు సి యూనియన్ సంబంధించిన నాయకులు గెలవడం జరిగిందన్నారు. అదే ఉత్సాహంతో ఐటీసీ లోని ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో కూడా ఐఎన్టియుసి యూనియన్ గెలిపించాలని కోరారు. కార్మికులకు సంక్షేమం, మెరుగైన వేతనం, ఉద్యోగ భద్రత వంటి సదుపాయాలు కల్పించే బాధ్యత ఐఎన్టీయూసీ యూనియన్ చేపడుతుందని అందుకు పూర్తి మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్థానిక శాసనసభ్యులుగా తాను కూడా అండగా ఉంటానన్నారు. ఐ టి సి లో ఏడు మెరుగైన వేతన ఒప్పందాలు అమలు చేసిన ఘనత ఐఎన్డీయూసీకి ఉన్నదని అదేవిధంగా 14వ వేతన ఒప్పందం కూడా ఐఎన్టియుసి గెలుపుతో గెలుపుతో సాధ్యమవుతుందని ప్రతి ఐఎన్టియుసి కార్మికుడు గడిచే ఈ ఐదు రోజులు శక్తిని మించి పనిచేస్తూ గెలుపే లక్ష్యంగా అడుగులు వేయాలని ఎలాంటి తారతమ్యాలకు, విద్వేషాలకు, వెళ్లకుండా ఐఎన్టియుసి గుర్తు త్రాసు గుర్తుపై అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కార్మికులను కోరారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ ప్రసిద్ధిగాంచిన ఐటీసీ కర్మాగారం లో జరగబోయే ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో ఐఎన్టియుసి గెలుపు ఖాయమని, కార్మికులందరూ విజయోత్సవానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. సంక్షేమ ఫలాలతో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ను ముందుకు వెళ్తుందని అదే స్ఫూర్తితో పేపర్ కర్మాగారంలో కార్మికుల అభివృద్ధి కోసం వారికి అందే సంక్షేమ ఫలాల కోసం నిరంతరం వారి పక్షాన నిలబడే ఐఎన్టియుసి యూనియన్ తప్పకుండా గెలిపించుకోవాలని అన్నారు. పార్టీ కార్యాలయం ప్రారంభానికి వచ్చినటువంటి కార్మికులను చూస్తేనే విజయంపై అంచినా వెయ్యవచ్చునని ఎలాంటి అధైర్య పడవద్దని గెలుపు గ్యారెంటీ అని అయినా ప్రతి ఓటు విలువైనదేనని సుమారు 1253 ఓట్లు ఉండగా అందులో 750 ఓట్లు పైగా ఐ ఎన్ టి యు సి కి పడేవిధంగా పక్క ప్రణాళికతో అడుగులు వేయాలని అన్నారు. ఐ ఎన్ టి యు సి గెలిపిస్తే అభివృద్ధిని చేసి చూపించడంలో తాను అండగా ఉంటానన్నారు. అంతకుముందు ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు ఐఎన్టియుసి గెలుపును ఎవరు అడ్డుకోలేరని కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టియుసి నాడు స్వర్గీయ సీతయ్య కాడ నుండి మొన్నటి వరకు మంచి వేతన ఒప్పందాలే అమలు చేసిన చరిత్ర తమకుందన్నారు. ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుతో కార్మికులకు వైద్య సేవలు అందించడంలో ఐఎన్టిసి యూనియన్ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. తమ యూనియన్ పై తనపై కొందరు అసత్య ప్రసారాలు చేయటం ఆశాస్పదంగా ఉందన్నారు. ఐటీసీలో పలుపు కాంట్రాక్టర్ నుండి మరికొన్ని కాంట్రాక్టర్లు అనుభవిస్తూ స్థలాలు ఆక్రమిస్తూ అతి తక్కువ టైంలోనే ధనవంతులుగా చలామణి అవుతూ డబ్బుతో ఎన్నికలు గెలవాలని తహతహలాడుతున్నాడని అలాంటి వ్యక్తులు ఐటిసి ట్రేడ్ యూనియన్ ఎన్నికల్లో గెలిపిస్తే కార్మికులకు కన్నీళ్లు తప్ప ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు కావని గుర్తు చేశారు. ఐ టి సి విస్తరణలో బదిలీ కార్మికుల సీనియర్టి ప్రకారం పర్మినెంట్ చేస్తూ ఒక చిత్తశుద్ధితో ఐఎన్టిసి యూనియన్ పని చేస్తుందని గుర్తు చేశారు. ప్రత్యర్థులకు ఖబర్దార్ అంటూ తనపై ఐఎన్టీయూసీ నాయకులపై యూనియన్ పై ఎలాంటి అవాకులు చవాకులు పేలితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అనంతరం అతిథులకు సెలవాలతో సత్కరించి కార్యాలయం ప్రారంభానికి వచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ డి సి రాష్ట్ర నాయకులు గోని దారుగా, రాష్ట్ర నాయకులు త్యాగరాజు, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జలీల్ ఖాన్, ఐ ఎన్టి యు సి అధ్యక్షులు గోనె రామారావు, ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి, పినపాక బి బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గోని రేణుక,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, చెన్నం ప్రసాద్ ,భజన సతీష్, మంద నాగరాజు, పోతిరెడ్డి వెంకటేష్ రెడ్డి, బాదం రమేష్ రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, ఐ ఎన్ టి యు సి యూనియన్ నాయకులు మిత్రపక్షాలు తదితరులు పాల్గొన్నారు.